www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
మంగళవారం
27-08-2024
సంపుటి : 01 | సంచిక : 115 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

V3 NEWS



డా॥ కాచం సత్యనారాయణ
CMD

బైడెన్‌కు మోదీ ఫోన్..

## ఉక్రెయిన్, బంగ్లా పరిస్థితులపై చర్చ

శాంతిస్థాపన దిశగా భారత్ తరఫున పూర్తి మద్దతిస్తామన్న ప్రధాని



**ఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో ఫోన్ సంభాషణ జరిపినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ లో పరిస్థితులు సహా ఆయా ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్య లపై సమగ్రంగా చర్చించినట్లు 'ఎక్స్' వేదికగా తెలిపారు. యుద్ధభూమిలో వీలైనంత త్వరగా స్థిరత్వం, మిగతా2లో...

## ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను ఉచితంగా అమలు చేయాలి

ఫీజులు వసూలు చేయడం దుర్మార్గం

అధికారులకు లక్ష్యాలు విధిస్తూ ప్రజలను వేధిస్తున్నారు

సీఎం రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాసిన హరీశ్ రావు



2



సివిల్స్‌లో ఎంపికే కావాలి..

# మీ ఏకైక లక్ష్యం

మెయిన్స్‌లో విజయం సాధించిన వారికి రూ.లక్ష అందజేస్తాం

- మా ప్రాధాన్యం విద్యా, ఉద్యోగాలు, వ్యవసాయం, రైతు సంక్షేమం..
- రాబోయే ఒలింపిక్స్‌లో రాష్ట్ర యువత పతకాలు సాధించాలి
- దేశానికి తలమానికంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ..
- 15 రోజుల్లో అన్ని వర్సిటీలకు వీసీలు, ప్రొఫెసర్ల నియామకం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సివిల్స్ మెయిన్స్‌కు క్వాలిఫై అయిన 135 మందికి రూ.లక్ష చొప్పున చెక్కుల అందజేత...

> “ ద్రౌపది స్వయంవరం సమయంలో అర్జునుడి లక్ష్యం చేప కన్నుపై కేంద్రీకృతమైనట్లే సివిల్స్‌లో ఎంపిక కావడమనే ఏకైక లక్ష్యమే మీకు ఉండాలని తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిని ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుటుంబ, ఆర్థిక, ఇతర సమస్యలను పట్టించుకోవద్దని సూచించారు. తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే కార్యక్రమం సచివాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు.

**విశ్వంభర, హైదరాబాద్:**

ద్రౌపది స్వయంవరం సమయంలో అర్జునుడి లక్ష్యం చేప కన్నుపై కేంద్రీకృతమైనట్లే సివిల్స్‌లో ఎంపిక కావడమనే ఏకైక లక్ష్యమే మీకు ఉండాలని, కుటుంబ, ఆర్థిక, ఇతర సమస్యలను పట్టించుకోవద్దని సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే కార్యక్రమం సచివాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన అంశం నిరుద్యోగమేనని,నిరుద్యోగులు, విద్యార్థుల ఉద్యమాలతోనే తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, డీఎస్సీతో కలిపి మరో 35 వేల ఉద్యోగాల మిగతా2లో...

# పైసాలేక వెలవెల

## జీహెచ్ఎంసీ ఖజానా ఖాళీ

- బల్దియాలో గగనంగా మారిన రొటీన్ మెయింటనెన్స్
- పర్మినెంట్ కన్నా..డిప్యూటేషన్ల భారమే ఎక్కువ
- డిప్యూటేషన్ అధికారులదే హవా
- ఆయా రామ్ గయారామ్ గా బదిలీలు
- కొత్త సర్కారు ఆదేశాల అమలు అంతంతమాత్రమే
- ఆర్థిక సంక్షోభంలోనూ ఆగని దుబారా ఖర్చులు
- ఉన్నతాధికారుల తీరుపై ఉద్యోగ, కార్మిక సంఘాల ఫైర్
- మరో దుబారా ఖర్చుకు స్టాండింగ్ కమిటీ గ్రీన్ సిగ్నల్
- స్టడీ టూర్ల ఏర్పాట్లలో కార్పొరేటర్లు
- సంక్షోభంలో సరదాలెందుకంటూ విమర్శలు

**విశ్వంబర హైదరాబాద్ :**

మహానగరంలోని కోటిన్నర మంది జనాభాకు అత్యవసరమైన సేవలందించే జీహెచ్ఎంసీ ఖజానా మొత్తంగా ఖాళీ అయింది. రాష్ట్ర అవతరణకు ముందు వెయ్యి కోట్ల ప్రాపర్టీ ట్యా క్స్ , మరో వెయ్యి కోట్ల ఫిక్స్ డ్ డిపాజిట్ల బాండ్లతో కళకళలాడిన ఖజానా లో ఇపుడు పైసా లేక వెలవెలబోతుంది. ఆర్థిక స్తోమతకు మించి అప్పులు మిగతా3లో...




## భారీగా నమోదవుతున్న డెంగీ కేసులు

5,372 మందికి సోకినట్లు వైద్యారోగ్య శాఖ వెల్లడి

అత్యధికంగా హైదరాబాద్లో 1,852 కేసులు నమోదు

2

## దమ్ముంటే పాతబస్తీలోని ఆక్రమణలను కూల్చాలి



- కమిషనర్‌కు కన్నించకుంటే చూపించేందుకు నేను రెడీ
- హామీలు నెరవేర్చలేకనే తెరపైకి హైడ్రా
- ప్రభుత్వంపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఫైర్

2



నేడు యాదాద్రికి గవర్నర్

## జిష్ణుదేవ్ వర్మ

బ్రేక్ దర్శన వేళల్లో మార్పులు

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం యాదాద్రి పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీలక్ష్మీనరసింహ స్వామికి గవర్నర్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. మిగతా2లో...

## అక్రమ నిర్మాణాలు నేలమట్టం



అడ్డుకున్న స్థానికులు, ఉద్రిక్తత

భారీ బందోబస్తు మధ్య నిర్మాణాల కూల్చివేత

కబ్జా నుంచి ఎకరం స్థలానికి విముక్తి

78 శాతం ప్రజలు హైడ్రాను సమర్థిస్తున్నారు: ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

అక్రమ నిర్మాణాలన్నీ నీలమట్టం చేస్తాం: మంత్రి పొన్నం

**విశ్వంబర హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాదులోని ట్రై సిటీలలోని ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు, కుంటలను కాపాడేందుకు రాష్ట్ర సర్కారు ఏర్పాటు చేసిన హైడ్రా సోమవారం మరో ఎకరం భూమికి కబ్జా నుంచి విముక్తి కలిగించింది. రాయదుర్గం మండలంలోని షేక్ పేటలోని సర్వే నంబర్లు 2,3,4,5 లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా, జిహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ అధికారులు సోమవారం నేలమట్టం చేశారు. ఉదయం కూల్చివేతలు చేపట్టేందుకు మిగతా3లో...

సోషల్ మీడియాలోకి

## హైడ్రా

'ఎక్స్'లో ఖాతా ప్రారంభం

2

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## వక్ఫ్ సంస్థలను దెబ్బతీసేలా వక్ఫ్ చట్ట సవరణ బిల్లు


వ్యతిరేకించిన తెలంగాణ వక్ఫ్ బోర్డు

రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ఆధ్వర్యంలో సమావేశం

పాల్గొన్న ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ



2



### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫామ్ ధర ₹ 109 | రిటైల్ ₹ 131 |
| స్కిన్ ₹ 190 | స్కిన్ లెస్ ₹ 216 |

## డ్రైవర్ రహిత కారు అద్భుతం

- హైదరాబాద్ ఐఐటీ దేశానికే గర్వకారణం
- ఈ సాంకేతికత త్వరలో ఆచరణలోకి రావాలి
- ఏఐ సేవలను అన్ని రంగాల్లో వినియోగించుకుంటున్నాం
- మంత్రి శ్రీధర్ బాబు



2

## ప్రతి మండలంలో ప్రత్యేక మెడికల్ స్టోర్లు

- ఆయుర్వేద ఔషధాలకు తగిన గుర్తింపు లభించేలా చర్యలు
- మందులు విరివిగా మార్కెట్లోకి వచ్చేలా చూస్తున్నాం
- కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ వెల్లడి



2

విశ్వంభర
V3 NEWS

## బైడెన్‌కు మోదీ ఫోన్..
## ఉక్రెయిన్, బంగ్లా పరిస్థితులపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

శాంతిస్థాపన దిశగా భారత్ తరపున పూర్తి మద్దతును పునరుద్ఘాటించినట్లు చెప్పారు. బంగ్లాదేశ్ పరిస్థితులు కూడా ప్రస్తావనకు వచ్చినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. బంగ్లాలో మైనారిటీలు, ముఖ్యంగా హిందువుల భద్రత, త్వరగా సాధారణ స్థితిని నెలకొల్పాల్సిన అవసరాన్ని చాటిచెప్పినట్లు తెలిపారు. అంతకుముందు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్‌తో మోదీ మాట్లాడారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతి, క్వాడ్ సహా ఆయా వేదికలపై సహకారాన్ని సమీక్షించినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ ఇటీవల పోలండ్, ఉక్రెయిన్లలో పర్యటించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్- రష్యాల మధ్య నెలకొన్న వివాదాన్ని చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు. మరోవైపు.. వచ్చే నెలలో ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనడానికి న్యూయార్క్ వెళ్లనున్నారు. సెప్టెంబరు 22న అక్కడి లాంగ్ ఐలండ్లో భారత సంతతి వారిని ఉద్దేశించి అనంతరం సెప్టెంబరు 26న ఐరాస జనరల్ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

## భారీగా నమోదవుతున్న డెంగీ కేసులు

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా డెంగీ కేసులు భారీగా నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 5,372 మంది డెంగీ బారిన పడినట్లు వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. మొత్తం 81,932 నమూనాలను పరీక్షించగా.. అందులో 6.5శాతం పాజిటివ్గా తేలినట్లు ప్రకటించింది. అత్యధికంగా హైదరాబాద్లో 1,852 మందికి డెంగీ సోకగా.. సూర్యాపేటలో 471, మేడ్చల్లో 426, ఖమ్మంలో 375, నల్గొండలో 315, నిజామాబాద్లో 286, రంగారెడ్డిలో 232, జగిత్యాలలో 185, సంగారెడ్డిలో 160, వరంగల్‌లో 110 కేసులు నమోదయ్యాయి. మరోవైపు, 152 మందికి చికున్ గున్యా, 191 మందికి మలేరియా సోకినట్లు ఆరోగ్యశాఖ పేర్కొంది. జులైలో ఫీవర్ సర్వే చేపట్టిన ఆరోగ్యశాఖ... ఇప్పటి వరకు 1,42,78,723 హౌస్ హోల్డ్స్ సర్వే చేసినట్లు పేర్కొంది.

## ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్‌ను ఉచితంగా అమలు చేయాలి

**విశ్వంభర, హైదరాబాద్:** ఎస్‌ఆర్‌ఎస్ స్కీమ్‌ను ఉచితంగా అమలు చేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఉచితమని చెప్పి.. ఇప్పుడు ఫీజులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. అధికారులకు లక్ష్యాలు విధిస్తూ ప్రజలను వేధిస్తున్నారని విమర్శించారు. ఎల్‌ఆర్‌ఎస్ ఉచితంగా అమలయ్యేలా చూసే బాధ్యత బీఆర్‌ఎస్ తీసుకుంటుందన్నారు.

## సోషల్ మీడియాలోకి హైడ్రా..

**విశ్వంభర, హైదరాబాద్:** నగరంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను 'హైడ్రా' నేలమట్టం చేస్తోంది. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలను గుర్తించి ఒక్కొక్కటిగా కూల్చివేస్తోంది. ఈ చర్యలను కొన్ని వర్గాలు అభినందిస్తుండగా.. మరికొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. హైడ్రా తన పని తాను చేసుకుపోతోంది. తాజాగా ఈ సంస్థ సోషల్ మీడియా ప్లాట్ఫాం 'ఎక్స్'లోకి అడుగుపెట్టింది. 'కమిషనర్ హైడ్రా' పేరుతో ఖాతాను ప్రారంభించింది. అయితే, గతంలో ఉన్న 'ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్(ఈడీవీఎం) ఖాతానే హైడ్రాగా మార్చినట్లు తెలుస్తోంది.

## ప్రతి మండలంలో ప్రత్యేక మెడికల్ స్టోర్లు

**ఇందౌర్:** దేశంలోని ప్రతి మండలంలో ప్రత్యేక మెడికల్ స్టోర్ లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాధవ్ వెల్లడించారు. ఆయుష్ ఔషధాల లభ్యతే లక్ష్యంగా ఈ స్టోర్లు తెరవనున్నట్లు తెలిపారు. ఆయుర్వేద ఔషధాలకు తగిన గుర్తింపు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందౌర్, దేవాస్, ఉజ్జయినిలలో వైద్య సంస్థలను సందర్శించి అక్కడి సౌకర్యాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తహసీల్ స్థాయిలో ఆయుష్ ఆస్పత్రులను సైతం ప్రారంభించనున్నట్లు తెలిపారు."ఆయుర్వేదానికి సంబంధించిన సంప్రదాయ జ్ఞానం ఒక తరం నుంచి మరో తరానికి కొనసాగుతోంది. ఆయుర్వేదంలో మంచి ఔషధాలు ఉన్నాయి.. కానీ వాటికి సరైన గుర్తింపు లభించడంలేదు. సాధారణ మెడికల్ స్టోర్ లలో కేవలం కొన్ని ఆయుష్ ఔషధాలు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల రోగులు, ఈ మందుల్ని సూచించే వైద్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిశోధనల అనంతరం ఆయుష్ మందులు విరివిగా మార్కెట్లోకి వచ్చేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మందులు ప్రతిచోటా అందుబాటులో ఉండాలి. ఇందుకోసం దేశంలోని ప్రతి తహసీల్లో కనీసం ఒక ప్రత్యేక ఆయుష్ మందుల దుకాణాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నాం" అని పేర్కొన్నారు.

## వక్ఫ్ సంస్థలను దెబ్బతీసేలా వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

**విశ్వంభర, హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ సర్కారు తీసుకువచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ వక్ఫ్ బోర్డు వ్యతిరేకించింది. ప్రతిపాదిత బిల్లు వక్ఫ్ సంస్థలను దెబ్బతీసేలా ఉందని బోర్డు పేర్కొంది. రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశమైంది. సమావేశంలో ఎంపీ, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీతో పాటు బోర్డు సభ్యులు పాల్గొన్నారు. చట్ట సవరణ కోసం ఏర్పాటు చేసిన జాయింట్ వర్కింగ్ కమిటీని కలిసి బోర్డు అభిప్రాయం తెలపాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అలాగే, బీజేపీయేతర రాష్ట్రాలకు చెందిన బోర్డుల చైర్మన్లు, సీఈవోలతో సమావేశం కావాలని నిర్ణయించామని ఒవైసీ పేర్కొంది. కేంద్రం తీసుకువచ్చిన అప్రజాస్వామిక వక్ఫ్ చట్ట సవరణ బిల్లును తిరస్కరించిన మొదటి బోర్డు తెలంగాణ వక్ఫ్ బోర్డు అని ఒవైసీ తెలిపారు. బిల్లు తిరస్కరణకు మద్దతు ఇచ్చిన సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# సివిల్స్‌లో ఎంపికే కావాలి.. మీ ఏకైక లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కల్పనకు నోటిఫికేషన్లు ఇచ్చి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణలో విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. వసతి గృహాలను అద్దె భవనాల్లో నిర్వహించారని, వందల మంది విద్యార్థులుంటే ఒకట్రెండు బాత్‌రూంలతో సరి పెట్టారని మండిపడ్డారు. తాము మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతిగృహాలన్నీ ఒకే కాంపౌండ్‌లో ఉండేలా, 20 నుంచి 25 ఎకరాల్లో రాష్ట్రంలో వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్స్ పేరుతో నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. మేం కేంబ్రిడ్జిలో, ఆక్స్‌ఫర్డ్‌లో, ఉస్మానియాలో చదువుకున్నామని, వాటిలో చదువుకున్నవారు గర్వంగా చెప్పుకుంటారని, భవిష్యత్‌లో తాము ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకున్నామని విద్యార్థులు చెప్పుకునేలా వాటిని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. మన విద్య సర్టిఫికేట్లకే పరిమితమవుతోందని, వేలాది మంది ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసినా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలకు వారిలో ఉండడం లేదని, మరోవైపు కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న వారు లభించక సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించి దానికి పారిశ్రామికవేత్తలు ఆనంద్ మహేంద్ర, శ్రీనివాసరాజులను చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా నియమించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మార్కెట్ అవసరాలకు తగినట్లుగా నిపుణులను తయారు చేసేందుకు వీలుగా ఆ యూనివర్సిటీలో సిలబస్, శిక్షణ, నిర్వహణకు నిధుల సమీకరణ అంతా చైర్మన్, వైస్ చైర్మన్, బోర్డు సభ్యులే చూసుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో అన్ని సర్టిఫికేట్, డిప్లమో కోర్సులు ఉంటాయని, ఈ ఏడాది విద్యా సంవత్సరం వృథా కాకుండా 2 వేల మందికి శిక్షణ ప్రారంభిస్తున్నామని, వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి యూనివర్సిటీ శిక్షణ ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**అన్నగా అండగా నిలుస్తా..**

విద్యార్థులకు, విద్యా రంగానికి తాము ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నా కొందరు కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తుంటే పరీక్షలు వాయిదా వేయించాలని విద్యార్థులతో ఆందోళనలతో చేయిస్తున్నారని మండిపడ్డారు. పోటీ పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టం ఉండదని, కానీ వాటికి ప్రిపేర్ అయ్యే విద్యార్థులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విద్యార్థులను



రెచ్చగొట్టి, వారి ప్రాణాలు తీసి రాజకీయ లబ్ధి పొంది అధికారంలోకి వచ్చారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. పదేళ్ల పాటు ఉద్యోగ కల్పనను పట్టించుకోనివారు, తమ ఉద్యోగాలు పోగానే మళ్లీ విద్యార్థులను రెచ్చగొట్టే పనికి పూనుకున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే పరీక్షల వాయిదా చేయాలంటూ విద్యార్థులను రెచ్చగొట్టే బావబామ్మర్ది వాళ్లే ఆమరణ దీక్ష చేయాలని సూచించానని ముఖ్యమంత్రి తెలిపారు. పది, పదిహేను రోజుల్లోనే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకం చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అన్నగా తాను అండగా నిలబడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయం ఇచ్చారు. కొందరి మాయమాటల ప్రభావంలో పడి నిరసనలు, ధర్నాలకు దిగొద్దని, కొందరి కుట్రలకు పావులుగా మారొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం ఏం చెబుతోంది.. ఏం చేస్తోంది.. వాళ్లేం చెబుతున్నారు.. ఏం చేస్తున్నారనే దానిపై సొంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం దృష్టికి ఏ సమస్యలు తీసుకువచ్చినా సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**తెలంగాణ ప్రతిష్టను పెంచాలి..**

ఎస్సై నియామకాలు చేపడితే సగం మంది ఉమ్మడి నల్గొండ నుంచే ఎంపిక అవుతున్నారని, అందుకు కారణం ముందుగా అక్కడి నుంచి ఎంపికైన వారి స్ఫూర్తేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం సివిల్స్ ప్రిలిమ్స్ పూర్తి చేసిన వారంతా మెయిన్స్‌కు, ఆ తర్వాత ఇంటర్వ్యూకు అర్హత సాధించాలని, అంతిమంగా సివిల్స్‌కు ఎంపిక కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో ముందున్నా సివిల్స్ సాధనలో మనకంటే ఎంతో వెనుకబడిన బిహార్, రాజస్థాన్‌లతో పోల్చితే వెనుకబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి రూ.లక్ష సాయం అందించామని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధిస్తే మరో రూ.లక్ష అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.లక్ష పెద్ద మొత్తం కాకపోవచ్చని, కానీ ఈ ప్రభుత్వం మీ వెనుక ఉందనే ఆత్మవిశ్వాసం కల్పించడానికి భరోసా ఇస్తున్నామని తెలిపారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారు, మెయిన్స్, ఇంటర్వ్యూ.. ఎంపిక వరకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తనకు, మంత్రులకు తెలియజేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాటిని పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో సివిల్స్‌లో ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. మీ ఎంపికలు మీ కుటుంబానికి, మీ ఊరుకు, మీ జిల్లాకే కాక తెలంగాణకు గర్వకారణమనే విషయం గుర్తుంచుకోవాలని అభ్యర్థులకు సూచించారు. మీరు మా బిడ్డలనే విషయం తెలియజేయడానికే ఈ కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించామని ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో సచివాలయంలోని తనను, సీతక్క వంటి వారినే రానివ్వలేదని, సచివాలయం గడీ కాదని.. మీరు దూరం నుంచి దీనిని చూసే పరిస్థితి రావద్దనే కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం దగ్గర డబ్బులున్నా ఇటువంటి పనులు ఏం చేయలేదని తమ ప్రభుత్వ ప్రాధాన్యం విద్యా, ఉద్యోగాలు... వ్యవసాయం... రైతుసంక్షేమం అయితే...

### దేశానికి తలమానికంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ..

మొన్నటి ఒలింపిక్స్‌లో చిన్న చిన్న దేశాలు పదుల సంఖ్యలో పతకాలు సాధిస్తే... 140 కోట్ల జనాభా ఉన్న మన దేశం మాత్రం ఆశించిన స్థాయిలో పతకాలు సాధించలేదని, ఇది ఒక రకంగా మనకు అవమానకరమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవల దక్షిణ కొరియా పర్యటనలో ఓ స్పోర్ట్స్ యూనివర్సిటీకి వెళ్లానని, ఆ యూనివర్సిటీలో శిక్షణ పొందిన వారు 19 పతకాలు సాధిస్తే, ఒక క్రీడాకారిణి ఏకంగా మూడు స్వర్ణ పతకాలు సాధించిందన్నారు. రాబోయే ఒలింపిక్స్‌లో మన యువత పెద్ద సంఖ్యలో పతకాలు సాధించేలా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి రూపకల్పన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ యూనివర్సిటీ నుంచి అత్యధిక పతకాల సాధన ద్వారా తెలంగాణ దేశానికే తలమానికంగా నిలవాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

గతంలోని వారి ప్రాధాన్యత... ఫాంహౌస్‌లు..ఇతర కార్యక్రమాలని ముఖ్యమంత్రి విమర్శించారు. అనంతరం మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెక్కులు అందజేశారు. అనంతరం వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సింగరేణి పరిధి ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, గండ్ర సత్యనారాయణరావు, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యానారాయణ, ఖమ్మం, పెద్దపల్లి ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, గడ్డం వంశీ, సింగరేణి సీఎండీ బలరాం , సీఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దమ్ముంటే పాతబస్తీలోని ఆక్రమణలను కూల్చాలి

**విశ్వంబర హైదరాబాద్:**

నగరంలోని శివార్లలో చెరువులు, కుంటలు, నాలాలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చేస్తున్న హైడ్రా కు దమ్ముంటే పాతబస్తీలోని అక్రమ నిర్మాణాలను కూల్చాలనిబీజేఎల్పీ నేత ఏలేటీ మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేకనే ప్రజల దృష్టి మల్లించేందుకే హైడ్రాను తెరపైకి తెచ్చిందని ఆయన మండిపడ్డారు.. సోమవారం బీజేపి రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం కొంత మందిని టార్గెట్ చేసుకునే మాత్రమే హైడ్రా పని చేస్తుందనే అనుమానాలెన్నో ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. సల్కం చెరువులో ఉన్న ఓవైసీ భూములను కూల్చే దమ్ముందా? అంటూ ప్రశ్నించారు. ఆ అక్రమ నిర్మాణాలు కమిషనర్ కు కన్పించకుంటే తాను నేరుగా ఫీల్డ్ కు వచ్చి చూపిస్తానని కూడా ఆయన ఎద్దేవా చేశారు. ఆ అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు హైడ్రా వద్ద జేసీబీలు లేకుంటే తానే పక్క రాష్ట్రం నుంచి తెప్పిస్తానని కూడా ఏలేటీ సవాలు విశిరారు. ఓల్డ్ సిటీ గుర్రం చెరువు , జల్ పల్లి చెరువు అక్రమ నిర్మాణాల వివరాలు ఉన్నాయా? పంపించలా? అంటూ వ్యాఖ్యానించారు. ఓల్డ్ సిటీ లో ఇష్టానుసారంగా చెరువులు, గుట్టలను కబ్జా చేస్తున్నా, గత పాలకులు కళ్లు మూసుకున్నారని విమర్శించారు. మీకు దమ్మూ, ధైర్యం ఉంటే ఓల్డ్ సిటీ నుంచి కూల్చివేతలు ప్రారంభించాలంటూ సవాలు విసిరారు. ఓవైసీ చేపట్టిన అక్రమ నిర్మాణాలు ఎప్పటిలోగా కూల్చుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన వారి మీద చర్యలు ఏమైనా తీసుకుంటారా? లేక చర్యలను కేవలం కూల్చివేతలకే పరిమితం చేస్తారా? అంటూ ప్రశ్నించారు. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలకు అడ్డదారిలో అనుమతులిచ్చి సొమ్ము చేసుకున్న అధికారులపై ఏమైనా చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించారు. హైడ్రా చేపడుతున్న కూల్చివేతలు సెలెక్టివ్ గా ఉండటం సరికాదని వ్యాఖ్యానంచారు. ఎక్కడ అక్రమ నిర్మాణాలున్నా, చట్టాన్ని ఫాలో అవుతూ కూల్చివేయాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ తెచ్చిన డెక్కన్ ఇన్ఫ్రాక్షన్ ల్యాండ్ పోలింగ్ ( దిల్ ) పేరుతో సేకరించిన భూములు ఎక్కడ ఉన్నాయో? కాంగ్రెస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. 2008 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తయారు చేసిన మాస్టర్ ప్లాన్ ను ఇంకా కొనసాగించటం కరెక్ట్ కాదని వ్యాఖ్యానించారు. తయారు చేసింది. మాస్టర్ ప్లాన్ చేంజ్ చేయాలని, మాస్టర్ ప్లాన్ అంటే బెదిరించటానికి కాకుండా చిత్తశుద్ధితో అమలు చేసేలా ఉండాలని ఆయన సూచించారు.

# డ్రైవర్ రహిత కారు అద్భుతం

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** ఐఐటీ హైదరాబాద్ రూపొందించిన ఈ టెక్నాలజీ మన దేశానికి గర్వకారణంగా ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రయోగ దశలో ఉన్న ఈ టెక్నాలజీ త్వరలోనే ఆచరణలోకి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భారత విజ్ఞాన పరిశోధనా సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో రూపొందించిన డ్రైవర్ లేకుండా నడిచే కారు అద్భుతంగా ఉందని మంత్రి ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ క్యాంపస్ లో డ్రైవర్ లెస్ వెహికిల్‌లో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఐఐటీ డైరెక్టర్ మూర్తి తో కల్సి సోమవారం ప్రయాణించారు. అంతకుముందు ఐఐటీ పరిశోధన సంస్థ పని తీరు గురించి మంత్రి శ్రీధర్ బాబు డైరెక్టర్ మూర్తిని



అడిగి తెలుసుకున్నారు. సిలికాన్ వ్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తను కూడా డ్రైవర్ లెస్ వెహికిల్‌లో ప్రయాణం చేశామని, అక్కడి కంటే అద్భు తమైన అనుభూతి ఇప్పుడు ప్రయాణం చేస్తుంటే కలిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ టెక్నాలజీకి సంబంధించిన విషయాలను తమ సహచరులతో మాట్లాడి, అన్ని ప్రభుత్వ విభాగాల్లో వినియోగించుకునే విధంగా చూస్తామన్నారు. ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలను అన్ని రంగాల్లో ఉపయోగించుకుంటామని మంత్రి వెల్లడించారు. ప్రయోగ దశలో ఉన్న డ్రైవర్ లెస్ సాంకేతికత త్వరలోనే ఆచరణలోకి రావాలి. ఏఐ సేవలను అన్ని రంగాల్లో వినియోగించుకుంటామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## నేడు యాదాద్రికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ..

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో యాదాద్రిలో మంగళవారం బ్రేక్ దర్శన వేళల్లో మార్పులు చేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. భక్తుల బ్రేక్ దర్శన సమయం ఉదయం 10 గంటల నుంచి ఉదయం 10.30 గంటలకు మార్చినట్లు పేర్కొన్నారు. అంతరాలయ దర్శన సమయం ఉదయం 9.30 నుంచి ఉదయం 10 గంటలకు మార్చినట్లు తెలిపారు. యాదాద్రి పుణ్యక్షేత్రంలో ప్రతి మంగళవారం స్థానికులకు అంతరాలయ దర్శనం కల్పిస్తున్న సంగతి తెలిసిందే.

## సివిల్స్ ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం అండ

**ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కు అందించిన సీఎం రేవంత్ రెడ్డి**

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** సివిల్స్ పరీక్షలకు ( ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ )వంటి పరీక్షలకు సిద్ధమయ్యేవారికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలో పాసై.. మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన వారికి ఒక్కొక్కరికీ రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని.. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల విడుదలైన యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తీర్ణులై.. మెయిన్స్ పరీక్షకు సెలెక్ట్ అయిన వారికి సోమవారం సీఎం రేవంత్ రెడ్డి.. రూ.లక్ష చెక్కులు అందించారు. ఈ నేపథ్యంలోనే మెయిన్స్ పరీక్షకు సెలెక్ట్ అయిన వారి లిస్ట్‌ను కూడా జిల్లాల వారీగా అధికారులు విడుదల చేశారు.ఇక సెక్రటేరియట్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన వారికి రూ.లక్ష చెక్కును రేవంత్ రెడ్డి స్వయంగా తన చేతుల మీదుగా అందించారు. తెలంగాణ నుంచి మెయిన్స్ పరీక్షకు మొత్తం 135 మంది అర్హత సాధించారు. వారందరికీ రూ.లక్ష చొప్పున సీఎం ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇక ఈ 135 అభ్యర్థుల్లో 113 మంది పురుషులు ఉండగా.. 22 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. ఇక వారిలో 21 మంది జనరల్ కేటగిరీకి చెందినవారు కాగా.. 62 మంది ఓబీసీ, 19 మంది ఎస్సీ, 33 మంది ఎస్టీ కేటగిరీకి చెందిన వారు ఉన్నట్లు ప్రభుత్వ అధికార వర్గాలు వెల్లడించాయి.ఇక జిల్లాల వారీగా ఈ రూ.లక్ష ఆర్థిక సాయానికి ఎంపికైన వారి జాబితాను కూడా అధికారులు విడుదల చేశారు. అత్యధికంగా రంగారెడ్డి జిల్లా నుంచి 14 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ పరీక్షకు ఎంపికయ్యారు. ఆ తర్వాత వరంగల్ అర్బన్ జిల్లాలో 12 మంది.. మేడ్చల్ - మల్కాజ్‌గిరి 11.. నల్గొండ 10.. ఖమ్మం 9.. కరీంనగర్ 8, మహబూబాబాద్ 7.. మంచిర్యాల్ 7.. నిజామాబాద్ 5, భద్రాద్రి కొత్తగూడెం 5, జగిత్యాల 4, సిద్దిపేట 4, మహబూబ్‌నగర్ 4, వరంగల్ రూరల్ 4, నాగర్‌కర్నూలు 4, సూర్యాపేట 4, హైదరాబాద్ 3, జనగామ 3, పెద్దపల్లి 3, సంగారెడ్డి 3, ఆదిలాబాద్ ఇద్దరు, నిర్మల్ ఇద్దరు అభ్యర్థులు మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించారు. ఇక ఆసిఫాబాద్ కొమురం భీమ్.. జైశంకర్ - భూపాలపల్లి.. జోగులాంబ గద్వాల్.. మెదక్.. నారాయణపేట్.. వికారాబాద్.. వనపర్తి జిల్లాల నుంచి ఒక్కొక్క అభ్యర్థికి రూ.లక్ష చొప్పున చెక్కులను సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు.

# పైసా లేక వెలవెల

(మొదటి పేజీ తరువాయి)

చేసిన బల్దియా మిత్తీలు, ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లను, కాంట్రాక్టర్లకు బిల్లులను చెల్లించలేక ఆర్థికంగా సతమతమవుతుంది. కార్పొరేషన్ ను గట్టెక్కించేందుకు పాలక మండలి, అధికారగణం ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నాయా? అంటే అదీ లేదు. కార్పొరేషన్ తరపున ప్రజలకు జవాబుదారిన తామేనని చెప్పుకునే పాలక మండలి మరో అడుగు ముందుకేసి స్టడీ టూర్ల పేరిట దుబారా ఖర్చులకు తెర దీసే ప్రయత్నంలో ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో కార్పొరేటర్ల స్టడీ టూర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. నగర వాసులకు అందిస్తున్న పౌర సేవల నిర్వహణ వ్యయం, అభివృద్ధి పనుల మాట అలా ఉంచితే కనీసం రొటీన్ మెయింటనెన్స్ కూడా గగనంగా మారింది. మెయింటనెన్స్ పనులైన రోడ్ల నిర్వహణ, నాలాల పూడికతీత పనులకు సంబంధించి గడిచిన 14 నెలలుగా కాంట్రాక్టర్లకు రూ. 1240 కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉంది. బిల్లుల చెల్లింపుల కోసం ఇప్పటి వరకు రకరకాలుగా నిరసనలు వ్యక్తం చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల పంచాయతీని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు జాతీయ ఎన్నికల కమిషన్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. కానీ వారికి ఇప్పటి వరకు పైసా బిల్లులు చెల్లించకపోవటంతో వారు పనులు చేపట్టేందుకు ముందుకు రావటం లేదని తెల్సింది. ఫలితంగా ఇటీవల ఎంతో ఆర్భాటంగా చేపట్టాలనుకున్న వన మహోత్సవం కార్యక్రమం విఫలమైంది. గ్రేటర్ పరిధిలోని 30 సర్కిళ్ల పరిధిలో 80 లక్షల మొక్కలు నాటాలన్న లక్ష్యంగా పెట్టుకోగా, మొక్కల సరఫరా, నాటడం, సంవత్సర కాలం పాటు వాటిని పెంచే బాధ్యతలు తీసుకోవాల్సిన కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవటంతో మొక్కలు లక్ష్యంగా కేవలం 13 లక్షలకే పరిమితమైనట్లు సమాచారం. వరుసగా ఏడు సార్లు టెండర్ల ప్రక్రియలు చేపట్టినా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని తెల్సింది.

**ప్రైవేటీకరణ దిశగా...**

ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకోలేని బల్దియా సేవలను ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తుంది. ఇప్పటికే శానిటేషన్ లోని చెత్త కలెక్షన్, ట్రాన్స్ పోర్ట్ రాంకీ ఎన్విరో సంస్థకు ఒప్పందం చేసుకుని, అమలు చేస్తున్న సంగతి తెల్సిందే. ఇటీవలే నగరంలోని మెయిన్ రోడ్ల నిర్వహణను సమగ్ర రోడ్ల నిర్వహణ కార్యక్రమం(సీఆర్ఎంపీ) కింద ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించిన సంగతి తెల్సిందే. కానీ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన సంస్థల్లో జవాబుదారితనం కొరవడటంతో మళ్లీ కార్పొరేషన్ ఉద్యోగులే మరమ్మతులు చేస్తున్నట్లు సమాచారం. ఇదే విషయంపై ఇటీవలే జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీవ్ర స్థాయిలో దుమారం కూడా రేగింది. మెరుగైన నిర్వహణ పేరుతో పలు రకాల సేవలకు సంబంధించిన విధులను తగ్గించుకుంటున్నా, ప్రతి నెల పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతున్నా, ఇతర శాఖల నుంచి వచ్చే అధికారుల సంఖ్యను మాత్రం తగ్గించుకోకపోవటమే ఆర్థిక సంక్షోభానికి ప్రధాన కారణమన్న వాదనలున్నాయి. సంపాదన కోసం విదేశాలకు వెళ్లిన మాదిరిగా జీహెచ్ఎంసీ అందించే సేవలకు ఏ మాత్రం సంబంధం లేకున్నా, అక్రమార్జన కోసం పైరవీలు చేసుకుని జీహెచ్ఎంసీలోకి డిప్యూటేషన్ పై వస్తున్నట్లు పలు ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. జీహెచ్ఎంసీలో విధులు నిర్వర్తించకముందు, నిర్వహిస్తున్నపుడు, నిర్వహించి వెళ్లిన తర్వాత వారి ఆస్తులను లెక్కకడితే ఈ విషయం బయటపడుతుందని, సర్కారు రాష్ట్ర మున్సిపల్ శాఖపై కూడా శ్వేతపత్రం విడుదల చేయాలంటూ పలు ఉద్యోగ, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయం తక్కువ వ్యయం ఎక్కువగా ఉన్న పాతబస్తీలోని పలు రకాల బిల్లుల వసూళ్ల బాధ్యతలను సర్కారు ప్రైవేటు సంస్థలకు అప్పగించే యోచనలో ఉన్నట్లు సమాచారం.

**పర్మినెంట్ ఉద్యోగులతోనే ఆదాయం..**

జీహెచ్ఎంసీ ప్రధాన ఆర్థిక వనరమైన ప్రాపర్టీ ట్యాక్స్ ను 300 మంది బిల్ కలెక్టర్లు, 150 మంది ట్యాక్స్ ఇన్ స్పెక్టర్లు వారికిచ్చిన లక్ష్యం మేరకు వసూళ్లు చేస్తున్నారు. నగరంలోని 30 సర్కిళ్లల్లో క్షేత్ర స్థాయిలో వీరే ట్యాక్స్ వసూలు చేసి ఖజానా నింపుతుంటే, అవసరంలేని, అర్థరహితమైన ప్రతిపాదనలు తయారు చేస్తూ ఇతర శాఖల నుంచి వచ్చిన అధికారులు ఖజానాకు కన్నం వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. పన్ను వసూలుకు ఆర్థిక సంవత్సరంలోని ఏప్రిల్ నుండి మార్చి వరకు 12 నెలల సమయమున్నా, ఎక్కువగా వసూళ్లపై దృష్టి పెట్టేది కేవలం జనవరి నుంచి మార్చి వరకే. మిగిలిన రోజుల్లో కనిష్టంగా రోజుకి రూ. 30 లక్షలు, గరిష్టంగా రూ. 2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు పన్ను వసూలవుతుంది. జనవరి నుంచి మార్చి వరకు ఒక్కో రోజు ఏకంగా రూ. వంద కోట్ల వరకు వసూలైన సందర్భాలున్నాయి. జీహెచ్ఎంసీకి ఏటా రూ. 1900 కోట్ల నుంచి రూ. 2 వేల కోట్ల మధ్య ప్రాపర్టీ ట్యాక్స్ వసూలవుతున్నా, ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతాలు, పెన్షన్లు నెలకు రూ. 136 కోట్లు చెల్లించేందుకు అధికారులు తలలు పట్టుకుంటున్నారు. బల్దియాకి నిధులను సమకూర్చటంలో ట్యాక్స్ విభాగంలోని పర్మినెంట్ ఉద్యోగులు, టౌన్ ప్లానింగ్ లోని డీటీసీపీ ఉద్యోగులే విధులు నిర్వహిస్తుంటారే తప్పా, మిగిలిన విభాగాల్లోకి డిప్యూటేషన్ పై వచ్చిన అధికారులంతా నిధులను ఎలా దుబారాగా ఖర్చు చేసి, కమిషన్లు దండుకోవాలన్న ఆలోచనలో నిమగ్నమై ఉంటారంటూ బల్దియా పర్మినెంట్ ఉద్యోగులు చర్చించుకోవటం గమనార్హం.

## వరదలా డిప్యూటేషన్ వలసలు..

డిప్యూటేషన్లపై సీడీఎంఏ, ఎంఏయూడీ శాఖల నుంచి అధికారులు వరదలా వస్తుండటంతో బల్దియా పరిస్థితి మూలుగుతున్న నక్కపై తాటి కాయ పడినట్టయింది. గత నెలాఖరులో పురపాలక శాఖ చేసిన బదిలీల్లో భాగంగా మరో ఇద్దరు అదనపు కమిషనర్లు బల్దియాలోకి వచ్చారు. వారికి బదిలీ అయిన ఇరవై రోజుల క్రితం వరకు వారు పోస్టింగ్ ల కోసం వెయిట్ చేశారంటే జీహెచ్ఎంసీ లో పోస్టింగ్ కు ఎంత విలువుందో అంఛనా వేసుకోవచ్చు. బల్దియా జీహెచ్ఎంసీగా రూపాంతరం చెందిన తర్వాత సీడీఎంఏ, ఎంఏయూడీల ఆధిపత్యమే కొనసాగుతుందన్న వాదనలున్నాయి. అత్యవసరమైన సేవల విధులతో పాటు పరిపాలనపరమైన విధులు ప్రైవేటు పరం చేస్తూ, బల్దియా ఆర్థికభారం తగ్గించుకుంటున్నా, అడ్డదారిలో తిష్టవేసిన డిప్యూటేషన్, రిటైర్డు అధికారుల సంఖ్య మాత్రం తగ్గటం లేదు. రొటీన్ మెయింటనెన్స్ గగనంగా మారినట్లు సమాచారం. ఒక్కో సారి నెల జీతాలు, పెన్షన్లు చెల్లించేందుకు మరుసటి నెల 15 వ తేదీ వరకు వరకు సమయం పడుతుందంటే సంక్షోభం ఏ స్థాయిలో ఉందో అంఛనా వేసుకోవచ్చు. కార్పొరేషన్ ఉద్యోగులు వివిధ మార్గాల్లో జీహెచ్ఎంసీ ఖజానా నింపుతుంటే, డిప్యూటేషన్లపై వచ్చిన అధికారులు ఖజానాకు కన్నం వేస్తున్నట్లు పర్మినెంట్ ఉద్యోగులు మండిపడుతున్నారు. సీడీఎంఏ, ఎంఏయూడీ విభాగాల నుంచే గాక, ఇతర శాఖల నుంచి అధికారుల వలస వరదలా రావటంతో ఏడు అంతస్తుల జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో చాంబర్లు కూడా సరిపోవటం లేదు. వచ్చిన వారంతా తమకు నచ్చిన విధంగా తమ ఛాంబర్ ను కార్పొరేట్ స్టైల్ లో ఆధునీకరించుకోవటం కూడా అదనపు భారంగా మారుతుంది. కొత్త సర్కారు హయాంలోనైనా పరిస్థితులు ఏమైనా మారుతాయోమోనని ఆశించినా అధికారుల అంచనాలన్నీ తారుమారయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీ ఇప్పటి వరకు రూ. 5 వేల కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్, రూ,. 2980 కోట్ల స్టాంప్స్, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఛార్జీలు బకాయి పడ్డా, ఆ ప్రస్తావన తేకుండానే ఇటీవలి బడ్జెట్ లో కేవలం రూ.3065 కోట్లను కేటాయించటం చర్చనీయాంశంగా మారింది. పైగా డిప్యూటేషన్లపై వచ్చిన అధికారులను, రిటైర్డు అయిన తర్వాత కొనసాగుతున్న వారిని వెనక్కి పంపించాలని నివేదికలు పంపిన నేపథ్యంలో సర్కారు ఇటీవల చేపట్టిన బదిలీల ఆదేశాలు కూడా బల్దియాలో అంతంతమాత్రంగానే అమలయ్యాయన్న విమర్శలున్నాయి. కార్పొరేషన్ సొంత ఉద్యోగుల కన్నా, డిప్యూటేషన్ ఉద్యోగుల సంఖ్య రోజురోజుకి పెరుగుతుండటంతో వారికి లక్షల్లో జీతాలు, కారు, చాంబర్ ఇతరత్ర సౌకర్యాల కల్పన ఆర్థిక సంక్షోభంలో జీహెచ్ఎంసీ పెను భారంగా మారుతుంది. మరో వైపేమో కార్పొరేషన్ కు చెందిన పర్మినెంట్ ఉద్యోగులు ప్రతి నెల పదుల సంఖ్యలో పదవీ విరమణలు పొందుతూ ప్రస్తుతం వారి సంఖ్య మూడున్నర వేలకు పడిపోయింది. కానీ కోటికి పై చిలుకు జనాభా ఉన్న నగరవాసులకు రకరకాల సేవలనందించేందుకు కనీసంరూ. 70 వేల నుంచి రూ.80 వేల మంది సిబ్బంది అవసరం కాగా, జీహెచ్ఎంసీలో పర్మినెంట్ మూడున్నర వేల మంది, ఔట్ సోర్స్, కాంట్రాక్టు ప్రాతిపదికన మొత్తం 30 వేల నుంచి 31 వేల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో పర్మినెంట్ ఉద్యోగులు మినహా మిగిలిన వారికి రూ. 20 వేల లోపే జీతాలుంటాయి. వీరంతా ఫోర్త్ , థర్డ్ క్లాసులకు చెందిన వారే ఉన్నట్లు సమాచారం. రూ. 20 వేల పై చిలుకు జీతాలు దాదాపు రెండున్నర వేల మందికున్నాయి. ఇది మించి వారికెలాంటి ప్రయోజనాల్లేవు. కానీ ఇతర శాఖల నుంచి జీహెచ్ఎంసీకి డిప్యూటేషన్ పై వచ్చే అధికారులకు జీతాలు లక్షల్లో, కారు, చాంబర్, సెల్ ఫోన్ ఇతర సౌకర్యాలను కల్పించటం జీహెచ్ఎంసీకి గగనంగా మారింది. అన్ని రకాల సౌకర్యాలు కల్పించినా, కనీసం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా? అంటే అదీలేదన్న విమర్శలున్నాయి.

# విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత దక్కాలి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**విశ్వంభర, హైదరాబాద్:** విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆనంద,ఆరోగ్య కరమైన రాష్ట్రాన్ని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఈరోజు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఆయన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన పోస్టర్ ను స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆవిష్కరించగా టీ షర్ట్ ను మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, విద్య రంగం తో పాటు క్రీడారంగాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని విద్యతోపాటు క్రీడలకు



సమ ప్రాధాన్యత దక్కినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ క్రీడలను దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ క్రీడాకారుల కు భరోసా కలిగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలోమూడు రోజుల వేడుకగా నిర్వహించడం అభినందనీయం అన్నారు.స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి మాట్లాడుతూ, క్రీడలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఇస్తున్న అధిక ప్రాధాన్యత వల్ల పదేళ్లుగా నిర్వీర్యం అయిపోయిన క్రీడారంగం ఒకసారిగా ఉత్సాహభరితంగా పనిచేస్తుందని అన్నారు. ఆగస్టు 27 28 తేదీల్లో ఎల్బీ స్టేడియంలో ఉద్యోగుల మధ్య క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని 29వ తేదీ నాడు గచ్చిబౌలిలో జరిగే జాతీయ క్రీడా దినోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. హైదరాబాద్ నగరంలోని అన్ని స్టేడియాల్ తో పాటు 33 జిల్లా కేంద్రాల్లో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన అభివృద్ధి పర్యాటక క్రీడల శాఖ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ సోనీ బాలాదేవి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి డిప్యూటీ డైరెక్టర్లు కోచులు, స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# షేక్ పేటలో అక్రమ నిర్మాణాలు నేలమట్టం

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికి చేరుకున్న హైడ్రా సిబ్బంది, అధికారులుధికారులతో నిర్మాణాల యజమానులు వాదనకు దిగారు. ఈ నిర్మాణాలను నిర్మించుకునేందుకు స్థానిక మున్సిపల్ అధికారులు అనుమతులు ఇచ్చారని, కనీసం మీరు నోటీసులు కూడా ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తా వేస్తారంటు అడ్డుకున్నారు. స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. భారీగా పోలీసులు మోహరించి స్థానికులను అదుపు చేయడంతో అధికారులు ఎకరం స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించి, ఒక ఎకరం స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు.

**50 బుల్డోజర్లు సిద్ధం..**

గ్రేటర్ లోని ట్రైసిటిల్లో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా ఓ మాజీ మంత్రికి చెందిన అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు ఏకంగా 50 బుల్డోజర్లను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఒకే పార్టీకి చెందిన ఒక మాజీ మంత్రి అక్రమ నిర్మాణాలను కూల్చిన తర్వాత అదే పార్టీకి చెందిన మరో ఎమ్మెల్సీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలపై ఫోకస్ చేనునట్టు తెలిసింది.



**78 శాతం ప్రజలు హైడ్రాను సమర్థిస్తున్నారు: ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి..**

హైడ్రా చేపడుతున్న అక్రమ నిర్మాణాల నీలమట్టం వ్యవహారంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సోమవారం రాజేంద్రనగర్ లో స్పందించారు. హైదరాబాద్ తన నిర్వహించిన సర్వేలో 78 శాతం మంది ప్రజలు హైడ్రా చర్యలను సమర్థిస్తున్నారని చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణకు సర్కార్ తీసుకుంటున్న చర్యలు సరైనవేనని మద్దతిస్తున్నట్లు తాను నిర్వహించిన సర్వేలో తేలిందని ఆయన తెలిపారు. కానీ హైడ్రా మూడు రకాల లోపాలను సరి చేసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. నిర్మాణదారులను బాధితులను చేయడంతో పాటు ఆ ఇళ్ళను ఫ్లాట్లను కొనుగోలు చేసి మోసపోయిన బాధితులను కూడా ఆదుకోవటంతో పాటు అక్రమ నిర్మాణాలకు అడ్డదారిలో అనుమతులు ఇచ్చిన అధికారులను కూడా గుర్తించి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ ఏదైనా సర్కార్ చేసే మంచి పనిని సమర్థిస్తామని ఇప్పటికే బీజేపీ నేత ఈటెల రాజేందర్ హైడ్రా చర్యలను సమర్థించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

**అక్రమ నిర్మాణాలన్నీ నీలమట్టం చేస్తాం: మంత్రి పొన్నం..**

గ్రేటర్ హైదరాబాద్ సిటీలో చెరువులు, నాలాలు, కుంటలను కబ్జా చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలో అక్రమ నిర్మాణాలను గుర్తించి నేలమట్టం చేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. త్వరలో నగరంలో జరగనున్న జాతీయ క్రీడా దినోత్సవం సంబంధించిన పోస్టర్ను ఆయన సోమవారం ఎల్బీ స్టేడియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో హైదరాబాద్ లేక్ సిటీగా పేరుగాంచిందని ఇప్పుడు ఆ పూర్వ వైభవాన్ని వైభవాన్ని సంతరింపజేసేందుకే హైడ్రాను ఏర్పాటు చేసి చెరువులు కుంటలను కాపాడుతున్నామని వివరించారు. చెరువులు పరిరక్షించాలన్న చిత్తశుద్ధి ఉన్న వారు, స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే ఫిర్యాదులను స్వీకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఎక్కడైనా చెరువులు, కుంటలో ఉన్నాయన్న అనుమానం వచ్చిన తమకు ఫిర్యాదు చేయవచ్చునని ఆయన వెల్లడించారు. తమకు ఎవరిపై ఎలాంటి రాజకీయ కక్షలు లేవని కేవలం హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్తులో పొంచి ఉన్న వరద ముప్పు నుంచి కాపాడేందుకే అక్రమ నిర్మాణాల తొలగింపులు చేపట్టామని ఆయన వివరించారు. త్వరలోనే 33 జిల్లాల్లో రెవెన్యూ, పురపాలక, పోలీసు, నీటిపారుదల శాఖలను భాగస్వాములను చేస్తూ అక్రమ నిర్మాణాలను కూల్చివేసే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.



# రేసుగుర్రంలా దూసుకెళ్తున్న హైడ్రా





అక్రమం... అరాచకం... అన్యాక్రాంతం వంటివి అంతరింపజేసేందుకు హైడ్రా రేసుగుర్రంలా దూసుకెళ్తోంది. గత పదేండ్లలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు కబ్జాకు గురైనట్టు ఎప్పుడూ కాలేదంటే అతిశయోక్తి కాదు... అబద్ధం అంతకంటే కాదు. ఇక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలోనైతే ఈ పరిస్థితి మరీ దారుణంగా తయారు అయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా చెరువులు, కుంటల కబ్జాలు జరిగాయన్న విషయం చిన్న పిల్లలను అడిగినా చేప్పే పరిస్థితి ఉన్నది. కాగా, గతేడాది డిసెంబర్‌లో తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్ సర్కారు, కేసీఆర్ హయాంలో అవకతవకలను ఒక్కటొక్కటిగా వెలికి తీస్తూ అడుగులు వేస్తున్నది. తొలుత కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశం... తాజాగా 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చర్యలతో రాజధాని హైదరాబాద్‌లోని చెరువుల్లో ఆక్రమణలపై ప్రభుత్వం చాలా ధ్రుడ సంకల్పంతో ముందుకు వెళుతున్నది. ఇప్పటికే హైడ్రా అధికారులు హైదరాబాద్ పరిధిలోని అనేక ప్రదేశాలలోని ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లోని అక్రమ భవనాలను కూల్చుతున్నారు. చట్టాల పరిధిలో పనిచేస్తూ, చట్టాలను తోసిపుచ్చి నిర్మించిన అనేక భవనాలను బుల్డోజర్లతో కూల్చేస్తూ... ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడం సర్వత్రా సంతోషకరమైన అంశం. ఈ పరిణామం అందరం స్వాగతించాల్సిన విషయం. అయితే, పేదల గుడెసెల వైపు హైడ్రా చూడటం సరికాదు. గత వారం రోజులుగా హైడ్రా అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. హైడ్రా వేగం చూసే జన్వాడ ఫాంహౌస్ కేసులో మాజీ కేటీఆర్ తన బినామీ వ్యక్తి(పేరుకే లీజుకు తీసుకున్న అని చెప్పారు)తో హైకోర్టును ఆశ్రయించినా... అక్కడేం ఊరట కల్గలేదు. ఇక ప్రముఖ సినీ నటుడు తుమ్మిడికుంట చెరువును కబ్జా చేసి కట్టిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేడయం సాహసోసేతమైన చర్యగా అభివర్ణించవచ్చు. ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు తన మిత్రులవైనా విడిచిపెట్టేది లేదని చెప్పడం స్వాగతనీయం. హైడ్రాకు స్వయం ప్రతిపత్తి కల్పించి ఆ సంస్థ కమిషనర్‌గా ఏవీ రంగనాథ్‌ను నియమించిన ప్రభుత్వం, చాలా మంచి పని చేసిందని చెప్పవచ్చు. ఆయనకు మంచి సిన్సియర్ అధికారి అని పోలీసు డిపార్టుమెంటులో పేరుంది. అందుకే, అన్యాక్రాంతమైన భూములను రక్షిస్తూ... అక్రమార్కులు, విక్రమార్కుల గుండెల్లో ఆయన రైళ్ళను పరిగెత్తిస్తున్నారు. ఆ సంస్థ స్వతంత్రంగా పనిచేసే అవకాశాన్ని కల్పించి, రాజకీయ విమర్శలు రాకుండా జాగ్రత్తపడుతోంది. ఇదే సమయంలో గత పదేళ్ల కాలంలో తమ ప్రాంతాలలో జలసిరితో కళకళలాడిన చెరువులు, కుంటలను పూడ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టిన బీఆర్ఎస్ నేతల అక్రమాలను బయటపెట్టటమే హైడ్రా లక్ష్యమని, వారు చెరపట్టిన ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూముల కబ్జాల అంతు చూడాలని కూడా సామాజిక, పర్యావరణ వేత్తలు బలంగా కోరుకుంటున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలపై కేసీఆర్ ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి మూటలుగా మిగిలిపోగా, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ భూములను చెరబట్టిన వారి పీచమణచటమనే పనిని మొదలు పెట్టి తన నిబద్ధతను చాటుకుంటోందనే ప్రశంసలు తెలంగాణ ప్రజానీకం నుంచి వెల్లువెత్తుతున్నాయి. అయితే, విపక్ష బీఆర్ఎస్ నేతలు మాత్రం హైడ్రా తమ పార్టీ నేతలను భయభ్రాంతులకు గురిచేయటమే లక్ష్యంగా పనిచేస్తోందని విమర్శలకు దిగుతున్నారు. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అయితే, ఒక అడుగు ముందుకు వేసి ఏకంగా ఎదురుదాడి మొదలుపెట్టారు. హైడ్రా కేవలం తమ పార్టీ నేతల నిర్మాణాలనే లక్ష్యంగా చేసుకుంటోందని, కాంగ్రెస్ మంత్రులు, టీడీపీ అధినేత నిర్మాణాల జోలికిపోగలదా? అంటూ పస లేని వాదనను తెరపైకి తెచ్చే యత్నం చేశారు. తద్వారా ఒక స్వతంత్ర ప్రభుత్వ సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలకు ఆటంకం కలిగించటమే కాకుండా వాటికి రాజకీయ రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా తమ పార్టీ నేతలు అక్రమ నిర్మాణాలు చేపట్టారనే విషయాన్ని ఆయన పరోక్షంగా అంగీకరించారని భావించాల్సి వస్తోంది. హైడ్రా తీసుకుంటున్న చర్యలను సామాన్యులు స్వాగతిస్తుంటే.. బీఆర్ఎస్ నేతలు మాత్రం గుమ్మడికాయ దొంగ ఎవరంటే.. భుజాలు తడుముకున్నట్లుగా పొంతనలేని వాదనలు చేస్తున్నారు. ఒకవేళ, రేపోమాపో హైడ్రా గనక జన్వాడ ఫాంహౌస్‌ను కూల్చివేసే పరిస్థితే వస్తే, గత పదేళ్ల కాలంలో కేటీఆర్‌ను నమ్ముకొని చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను కబ్జా చేసి కట్టుకున్న తమ భవనాల పరిస్థితి ఏమిటి? పార్టీ అధినేతే తన అక్రమ భూములను కాపాడుకోలేక పోతే ఇక తమ పరిస్థితి ఏమిటని మెజారిటీ నేతలు లోలోన మనోవేధన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఇది హైదరాబాద్‌కే పరిమితం కాదని, రానున్న రోజుల్లో జిల్లా, మండల స్థాయి వరకు హైడ్రా చర్యలు తీసుకోనున్నదనే వార్తలతో క్షేత్రస్థాయిలోని గులాబీ శ్రేణుల్లో కలకలం నెలకొంది. ఇదే సమయంలో.. గత పదేళ్లుగా వీరు చేపట్టిన అక్రమ నిర్మాణాల గురించి ఫిర్యాదులు చేసీచేసీ విసిగిపోయిన సామాజిక కార్యకర్తలు, పర్యవరణ ప్రేమికులు.. మరోసారి ధైర్యంగా తమ ప్రాంతాల్లోని అక్రమ నిర్మాణాల మీద ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్ఎస్ హయాంలో సాగిన పలు అక్రమాలను గుర్తించి, వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. వీటిని రాజకీయకోణంలో చూస్తూ విపక్షాలు విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ధైర్యంగా ముందడుగు వేస్తోంది. మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రధాన ఆర్థిక కేంద్రంగా ఉన్న హైదరాబాద్ ప్రతిష్టకు మచ్చ తెచ్చే ఏ ప్రయత్నాన్నీ కాంగ్రెస్ సర్కారు ఉపేక్షించటం లేదు. డ్రగ్స్ మీద ఉక్కుపాదం, శాంతిభద్రతల వంటి అంశాలలో ఇప్పటికే ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అటు.. గొర్రెల స్కామ్, కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలోనూ ప్రభుత్వ నిర్ణయాలు సామాన్యుల మన్ననలు అందుకున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు మరో గుర్తింపు తెచ్చేందుకు రాజధానిని ఆనుకుని మరో నగర నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ హబ్, ఐటీ పార్కులు, హెల్త్ హబ్, ఏఐ ఆధారిత సంస్థలు ఈ కొత్త నగరంలో కొలువుదీరనున్న వేళ.. భాగ్యనగరపు భవితను దెబ్బతీసే ఏ చర్యనూ సహించకూడదనే ధోరణితో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. ఈ సాహసోపేతమైన అడుగుల ద్వారా సీఎం రేవంత్ ఒక మార్కునైతే స్రుష్టించగలిగారని స్పష్టం చెప్పవచ్చు. ఇదే విధంగా ప్రభుత్వం ముందుకెళ్ళి అక్రమార్కులు, వక్రమార్కులకు తగిన గుణపాఠం చెప్పాలని మనసారా ఆశిద్దాం...



- మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్ సత్తా పార్టీ,
రాష్ట్ర అధ్యక్షుడు
ఫోన్ :9550844433



## త్వరలోనే 35 వేల ఉద్యోగాల భర్తీ
### సీఎం రేవంత్ రెడ్డి

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ తీపి కబురు అందించింది . త్వరలోనే 35 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తాజాగా ప్రకటించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకు చరమ గీతం పాడుతామని స్పష్టం చేశారు. తాము ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తుంటే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పరీక్షలు వాయిదా వేయాలని అంటోందని మండిపడ్డారు. నైపుణ్యాలు లేని కారణంగానే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతోందన్నారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తేల్చి చెప్పారు. విద్యార్థులు, కంపెనీల మధ్య అంతరం ఏర్పడుతోందని సీఎం అన్నారు. ఇక తాము ఉద్యోగ నియామకాలు చేపడితే.. ప్రతిపక్షాలు పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారని.. తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 90 రోజుల్లోనే 30 వేల మందికి తమ ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు అందించిందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన.. మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. సరైన సమయంలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం తాము ఉద్యోగ ఖాళీల భర్తీ చేపడితే వాయిదా వేయాలని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ వాళ్ల ఉద్యోగాలు పోయిన తర్వాత.. వారికి నిరుద్యోగులు గుర్తుకొచ్చారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. గత 10 ఏళ్లలో అధికారం కోసం పని చేసి.. ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోయారని బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "మా కోసం మేము పని చేయమని.. తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడమే మా కర్తవ్యం'' అని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద.. తెలంగాణ నుంచి యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ పరీక్షకు ఎంపికైన 135 మంది అభ్యర్థులకు సోమవారం ఒక్కొక్కరికీ రూ.1 లక్ష చొప్పున చెక్కులను సీఎం రేవంత్ పంపిణీ చేశారు.

**2036 ఒలింపిక్స్‌కు తెలంగాణ ఆతిథ్యం.. సీఎం రేవంత్ రెడ్డి ధీమా**

గత ప్రభుత్వానికి ఉన్న ప్రాధాన్యతలు ఏంటో 10 ఏళ్లు కళ్లారా చూశామని.. విద్యార్థుల ఉద్యమం వల్లే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగ సమస్యను తెలంగాణలో శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తేల్చి చెప్పారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని తాను ఆశిస్తున్నట్టు చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని.. మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థిక సాయం చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.నైపుణ్యాలు లేకపోవడంతోనే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తామని.. యంగ్ ఇండియా వర్సిటీలో ఏటా 20 వేల మందికి శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ సిద్ధం చేస్తామని అన్నారు. త్వరలోనే అన్ని యూనివర్సిటీలకు కొత్త వీసీలను నియమిస్తామని.. వర్సిటీల్లోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని.. రాజకీయ లబ్ధి కోసమే నిరుద్యోగులను వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఉద్యోగ అర్హత పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని.. నిరుద్యోగులు చెప్పింది వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ తేల్చి చెప్పారు.

## దేశ వ్యాప్తంగా మౌలిక మార్పుకు దారితీసిన
# బి.ఎస్.రాములు తాత్విక గ్రంథాలు

> 23 ఆగష్టు 2024న హైదరాబాద్లోని రవీంద్రభారతిలో ఆధునిక భారతీయ సామాజిక తత్వవేత్త, మార్గదర్శి బి.ఎస్. రాములు 75వ జన్మదిన అమృతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం సెషన్లో ఆత్మీయుల సందేశాలతో పాటు 25 ఏళ్లలో తెలంగాణ సాహిత్యం, కథ, నవల, సాహిత్య విమర్శ, సామాజిక ఉద్యమాలు, తత్వశాస్త్రాలు అనే అంశాలపై సెమినార్లు జరిగాయి.

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో...రవీంద్ర భారతి సభాప్రాంగంలో 26 అడుగుల వెడల్పు పది అడుగుల ఎత్తుతో ఫ్లెక్సీ బ్యానర్ పై బి. ఎస్. రాములు వెలువరించిన 120 పుస్తకాల ముఖ చిత్రాలను కనులారా తిలకించే ఏర్పాటు అందరినీ ఆకట్టుకుంది. ఏమి రాసారు ఎన్ని రాసారు ఎన్ని రకాల సబ్జెక్టులపై రాసారో ఒకే 'చూపు'లో చూపరులకు తెలియజేసింది.ఈ సందర్భంగా 25 ఏళ్ళ బి.ఎస్. రాములు తాత్విక ఆలోచన పరిణామం గురించి ఉస్మానియా యూనివర్శిటీ ఫిలాసఫీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు డా|| వంశీధర్, జాజుల గౌరి, డా|| కర్రె సదాశివ్, ఎ. గవర్రాజు, జూపాక సుభద్ర, డా|| పిల్లలమర్రి రాములు తదితరులు సుదీర్ఘంగా ప్రసంగించారు.“1985 నుండి బి.ఎస్. రాములు నక్సలైట్ల ఉద్యమం, రాడికల్ ఉద్యమం నుండి మలుపు తిరిగి 1990 నుండి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఐక్యత గురించి, బౌద్ధం, అంబేద్కరిజం గురించి, మానవతావాదం, దళితవాదం, మహిళావాదం తదితర వాదాల నుండి సంశ్లేషించి, సమన్వయించి రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా భారతీయ సమాజాన్ని తాత్వికంగా ఎలా మలుపు తిప్పారో విశ్లేషించారు. సాహిత్య ప్రక్రియల్లో తద్వారా వచ్చిన అనేక మార్పులను వారు సంక్షిప్తంగా పేర్కొన్నారు. నక్సలైట్ల ఉద్యమంలో కుల సమస్యపై, నిర్బంధంపై బహిరంగ అవకాశాలను వాడుకోవడంపై, ఎన్నికల్లో పోటీ చేయడంపై తదితర అంశాలపై చేసిన చర్చలు, అందుకు ప్రాతిపథికగా రాసిన సిద్ధాంత ప్రతిపాదనలను పీపుల్స్ వార్ పార్టీ అచ్చువేయడానికి, కార్యకర్తలకు పంపిణీ చేయడానికి నిరాకరించడంతో వాటిని 'గతితర్క తత్వదర్శన భూమిక'గా మార్చి అచ్చు వేశారు. ఈ పుస్తకం 'దరకమే ఐక్యవేదిక'కు తాత్విక భూమికగా ఏర్పరిచింది. దేశ వ్యాప్తంగా కుల సమస్యను పట్టించుకోవడానికి కారణమైంది. అలా అనేక పార్టీలలో, ఉద్యమాలలో బి.ఎస్. రాములు తాత్విక గ్రంథాలు దేశవ్యాప్తంగా చేసిన చర్చలు, మౌలిక మార్పుకు దారి తీశాయి. సాహిత్య రంగంలో, అలంకార శాస్త్రాల్లో బహుజన దృక్పథాన్ని విస్తరింపజేసి సాహిత్య చరిత్రను కొత్త చూపుతో ఎలా రాయాలో మార్గదర్శనం చేశాయి. ఈ విషయాలను డా|| వంశీధర్, జాజుల గౌరిలతో పాటు జూపాక సుభద్ర చక్కగా విశ్లేషించారు.



బి.ఎస్. రాములు చేసిన నూతన కోణాల విశ్లేషణతో నక్సల్ ఉద్యమంలోకి యువకుల వలసలు పూర్తిస్థాయిలో ఆగిపోయారు. వాళ్ళంతా బి.ఎస్. నాయకత్వంలోని దరకమే ఐక్యవేదిక స్థాపనలో కలిసిరావడం జరిగింది. ఇలా వేలాదిమంది ఎన్కౌంటర్ పేరిట, ఉద్యమాల పేరిట అకాల మరణానికి గురికాకుండా, ఈ 'తాత్విక భూమిక' కాపాడగలిగింది. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వంటి అట్టడుగు వర్గాల యువకులు, విద్యార్థులు బలవుతున్నారని, వారందరిని ఇది అశాస్త్రీయ విద్యావిధానం అని మోసపూరిత మాటలతో చదువులు మానించి, ఉద్యమ కార్యకర్తలుగా మలుపుకోవడంలో ఉన్న కుట్రను బి.ఎస్. రాములు బద్దలు చేశారు. ఇది అశాస్త్రీయ విద్యావిధానమే అయితే అలా చెప్తున్న అగ్రకులాల ప్రొఫెసర్లు, నాయకులు, వారి పిల్లలను, వారి కులాలవారిని ఆర్టీసీ బస్టాండ్లలో, రోడ్లను పరిశుభ్రం చేసేవారిగా పెట్టాలని, వారి చదువులు మానేయించాలని, అప్పుడు బీసీ, ఎస్సీలు వచ్చి చదువుకుంటారని రాష్ట్ర వ్యాప్తంగా చేసిన ప్రసంగాలు, సిద్ధాంత చర్చలు ప్రజలను కదిలించాయి. జెండాలు మోయడం తప్ప, నిర్బంధాలకు గురికావడం, ఎన్కౌంటర్లలో చనిపోవడం తప్ప ఆయా పార్టీలలో నాయకులుగా దశాబ్దాలు గడిచినప్పటికీ అగ్రకులాలవారే కొనసాగుతున్నారని జరిగిన చర్చ ఒక్కొక్క మలుపుకు దారితీసింది. వారంతా ఆ తర్వాత క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 'దరకమే ఐక్యవేదిక' స్థాపనతో చురుకుగా పాల్గొని తదనంతరం అనేక అస్థిత్వ ఉద్యమాలకు దిక్సూచి అయిందని, ఇదంతా బి.ఎస్. రాములుగారి తాత్విక భావజాలంతో పాటు దరకమే ఐక్యవేదిక నిర్మాతలు నిర్వహించిన పాత్ర మహొన్నతమైనదని వక్తలు ప్రశంసించారు. వెయ్యేళ్ళ సాహిత్య చరిత్రను మలుపు తిప్పిన ఘనత 'దరకమే ఐక్యవేదిక'కు చెందుతుంది. ఈ రోజు ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, మహిళ, బహుజన మహిళలు, ఉత్పత్తి కులాలు ఈ రోజు నిర్ణయాత్మక పాత్రను సామాజికంగా, సాహిత్యంగా, రాజకీయంగా మలుపు తిప్పింది. కారంచేడు, చుండూరు బహుజన సమాజ్వాది పార్టీ పరిణామంలో లక్షలాది ప్రజలు సాయుధ పోరాట బాటను వదిలి ఈ జీవితంలోనే జీవితం గెలుచుకోవాలని, అభివృద్ధిలో, అధికారంలో, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో తమ వాటా రావాలని ముందుకు సాగడంలో 'దరకమే ఐక్యవేదిక' నిర్వహించిన పాత్ర మహొన్నతమైనది. యువత ఎవరికి వారు తమ జీవితాలను నిర్ణయించుకుని తమ లక్ష్యం వైపు ఎదగడానికి ఒక స్వేచ్ఛాయుత వాతావరణాన్ని మార్క్సిజం యొక్క ఆధిపత్య ధోరణి తాలూకు నిర్బంధాల నుంచి బయటపడేయడం జరిగింది.

యువతీ యువకులు ఉద్యమాలవైపు మల్లకుండా ఉన్నత విద్యావంతులుగా ఎదిగి తమ జీవితాలలో స్థిరపడడమే కాకుండా, సమాజ ఉన్నతికై అనేక సంస్థలను, కళాశాలలను, విద్యాసంస్థలను ప్రారంభించి తిరుగులేని నిర్ణయాత్మక శక్తిగా ఎదిగారు. 'దరకమే ఐక్యవేదిక'సృష్టించిన విజయాల పరంపర ఒక చెట్టు విత్తనాలు విశ్వవ్యాప్తంగా ఎదజల్లి ఎక్కడికక్కడ మొలకెత్తినట్లుగా సమాజంలో మార్పులు సంభవించడానికి భూమిక అయింది. అనేక ఫలాలనిస్తూ ఇవాళ తెలంగాణ, ఆంధ్రా ఇతర రాష్ట్రాల్లో నూతన చైతన్యం వెల్లివిరిసి అగ్రకులాధిపత్యాన్ని అన్ని రంగాల్లో ప్రశ్నించడంతో పాటు తామే ఆయా రంగాలను నిర్దేశించే స్థాయికి ఎదిగారు. ఇదంతా ఒక విత్తనం మహావృక్షంగా ఎదిగినట్లుగా సాగుతూ వచ్చిందని అని డా|| వంశీధర్, డా|| పిల్లలమర్రి రాములు, బి. నర్సింగరావు, కె. సీతారాములు, జూపాక సుభద్ర, జాజుల గౌరి, కర్రె సదాశివ్, ఎ. గవర్రాజు పలు కోణాల్లో విశ్లేషించారు”.

- డా|| కర్రె సదాశివ్
- ఎ. గవర్రాజు
- జాజుల గౌరి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు



**విశ్వంభర,హైదరాబాద్:** చెరువులను అక్రమంగా కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అన్నారు.సోమవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నేతలు, ఇతర పార్టీ నేతలు అక్రమంగా చెరువులను కబ్జా చేసారని ఆరోపించారు.ప్రభుత్వ సంపదను దోచుకొని కబ్జా చేసే అధికారం ఏ పార్టీ కి లేదని ఆయన తెలిపారు.సోషల్ మీడియా ఉంది కదా అని కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం చేసే పనులపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చెరువులు కుంటల పై మత్స్యకారుల కుటుంబాలు ఆధారపడి ఉంటాయని అందుకే చెరువులను కబ్జాలనుండి కాపాడుతున్న ముఖ్యమంత్రి కి మత్స్యకారుల కుటుంబాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.హైడ్రా పై ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి రాష్ట్రవ్యాప్తంగా దీన్ని అమలు చేయాలని కోరుతున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## 15.5 లక్షల నిధులతో కమిటీ హాల్ నిర్మాణం

### కార్పొరేటర్ బొమ్మకు బాలయ్య



**విశ్వంభర, మేడిపల్లి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్ కార్పొరేటర్ బొమ్మకు సుగుణ బాలయ్యకు సాటి మరెవ్వరూ రారని మెక్ డోవెల్ కాలనీ సంఘాల ప్రతినిధులు అభినందించారు. ఆదివారం రాత్రి మెక్ డొవెల్ కాలనీలో బొమ్మకు బాలయ్య కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం సొంత స్థలాన్ని ఇవ్వడమే కాకుండా హాలుకు అవసరమైన 15.5 లక్షల రూపాయలు నిధులను సొంత వ్యయంతో ఖర్చు చేసి కమ్యూనిటీ హాల్, మున్సిపల్ నిధులతో హైమాస్ లైట్లను కాలనీలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా కాలిని అభివృద్ధి ప్రదాతగా నిలిచిన బొమ్మకు బాలయ్య దంపతులను కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అభినందన సత్కారం చేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ ప్రజలకు బొమ్మకు బాలయ్య సుపరిచితమేనని, ఆయన ప్రజాప్రతినిధిగా ఎన్నికై అనేక సేవలందిస్తూ అందరి ఆదరాభిమానాలను చురగొన్నరని అభినందించారు. ప్రజాసేవే పరమార్ధంగా భావించే నాయకుల్లో బొమ్మకు బాలయ్య ఒకరని పేర్కొన్నారు. ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందించే నాయకులకు ఎల్లవేళలా ప్రజాధారణ ఉంటుందన్నారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మెక్ డోవెల్ కాలనీకి అన్ని విధాలుగా సేవలు అందిస్తున్న బొమ్మకు బాలయ్య దంపతులను సత్కరించి వారు కాలనీ కోసం చేసిన మంచి పనులను కొనియాడారు. 22వ డివిజన్ కార్పొరేటర్ దంతర పోయిన మహేశ్వరి కృపాసాగర్, పదవ డివిజన్ అధ్యక్షులు వెల్లంకి శ్రీనివాసరావు, మహిళా సెక్రటరీ శివరజని ,నాగరాజు, కాలనీ కమిటీ అడ్వైజర్ కుమార్, అధ్యక్షుడు డి.ఆదిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బి .ప్రసాద్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్,సెక్రటరీ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ తిరుపతిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రభాకర్, మారుతి, సదాశివం చారి,వెంకటేష్‌కృష్ణారెడ్డి,నరసింహులు,కమిటీసభ్యులు,వెస్ట్‌బాలాజీ హిల్స్ సభ్యులు, పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ స్కాం..

### ట్రీట్ మెంట్ చేయకుండానే డబ్బులు కాజేసిన ఆస్పత్రులు

**విశ్వంభర ,తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో సీఎం రిలీఫ్ ఫండ్ స్కాంలో విచారణను సీఐడీ పోలీసులు వేగవంతం చేశారు. ట్రీట్ మెంట్ చేయకుండానే నకిలీ పేర్లతో నిధులు స్వాహా చేసిన ఆస్పత్రులపై కేసు నమోదు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 హాస్పటళ్లపై సిఐడి పోలీసులు కేసులు నమోదు చేశారు.30 ఆస్పత్రులు నకిలీ పిల్లల పేర్ల మీద వందల కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులు కొట్టేసారని నిర్ధారణ అయ్యింది. ఆస్పత్రి సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు కలిసి నిధులు కొట్టేసారని పోలీసుల ఇన్వెస్టిగేషన్ లో గుర్తించారు. సచివాలయంలోని సిఎంఆర్ఎఫ్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుపై సిఐడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ లో 10 హాస్పటళు ,, ఖమ్మంలో 10, నల్గొండ 4, కరీంనగర్ 2, వరంగల్ 1, మహబూబాబాద్ 2, హాస్పటళ్లపై ఆరు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పేషెంట్లు లేకుండా ఎలాంటి ట్రీట్మెంట్ చేయకుండానే బోగస్ బిల్లులతో ఆస్పత్రులు లక్షల్లో ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టాయి.

**గ్రేటర్‌హైదరాబాద్:** అరుణశ్రీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, శ్రీకృష్ణ హాస్పిటల్, హిరణ్య హాస్పిటల్, జనని హాస్పిటల్, డెల్టాహాస్పిటల్, శ్రీరక్ష హాస్పిటల్, ఎంఎంఎస్ హాస్పిటల్, ఏడీఆర్ఎం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, ఎంఎస్వీ ఇందిరా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, శ్రీసాయి తిరుమల హాస్పిటల్ **నల్లగొండ జిల్లా**: నవీన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మహేశ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, అమ్మ హాస్పిటల్, కరీంనగర్, సప్తగిరి హాస్పిటల్, శ్రీసాయి హాస్పిటల్.**వరంగల్ :** రోహిణి మెడికేర్ ప్రైవేట్) లిమిటెడ్, శ్రీసంజీవని హాస్పిటల్, సిద్ధార్థ హాస్పిటల్ హస్తినాపురం.**ఖమ్మం:** గ్లోబల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, డా.జె.ఆర్.ప్రసాద్ హాస్పిటల్, శ్రీవినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీసాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, వైష్ణవి హాస్పిటల్, సుజాత హాస్పిటల్, న్యూ అమృత హాస్పిటల్, ఆరెంజ్ హాస్పిటల్, మెగాశ్రీ హాస్పిటల్, శ్రీ శ్రీకర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్.

## గ్రూప్ 2 పరీక్షల తేదీలను ప్రకటించిన టీజీపీఎస్సీ


**విశ్వంభర ,తెలంగాణ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 18 విభాగాల్లో 783 గ్రూప్ 2 పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్షల తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు వాయిదా పడిన గ్రూప్ 2 పరీక్షలు ఎట్టకేలకు నిర్వహించేందుకు సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. ఈ ఏడాది డిసెంబరు 15, 16 తేదీల్లో నిర్వహించనున్నట్లు తాజాగా వెల్లడించింది. రెండు రోజుల పాటు జరిగే పరీక్షలు మొత్తం నాలుగు పేపర్లకు ఉంటాయి. రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు జరుగుతాయి. డిసెంబరు 15న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 (జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్), అదేరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 (హిస్టరీ, పాలిటీ, సొసైటీ) పరీక్ష జరుగుతుంది. డిసెంబరు 16న ఉదయం సెషన్‌లో పేపర్ 3 (ఎకానమీ, డెవలప్‌మెంట్) పరీక్ష, మధ్యాహ్నం సెషన్‌లో పేపర్ 4 (తెలంగాణ ఉద్యమం, ఏర్పాటు) పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు పరీక్ష తేదీకి సరిగ్గా వారం రోజుల ముందు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ వెల్లడించారు. నిజానికి రెండేళ్ల క్రితం నోటిఫికేషన్ వెలువడినప్పటికీ.. ఇప్పటి వరకు గ్రూప్ 2 పరీక్ష జరగకపోవడం తెలిసిందే.తెలంగాణ గ్రూప్-2 సర్వీసుల్లో 783 ఉద్యోగాలకు 2022లో ఉద్యోగ ప్రకటన వెలువడింది. ఈ పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. నోటిఫికేషన్ వెలువడిన కొద్ది రోజులకు ప్రకటించిన షెడ్యూలు ప్రకారం 2023 ఆగస్టు 29, 30 తేదీల్లో ఈ పరీక్షలు జరగాల్సి ఉంది. అయితే ఒక వైపు గురుకుల టీచర్ ఉద్యోగాల పరీక్షలు, మరో వైపు గ్రూప్ 2 పరీక్షలు వరుసగా ఉండటంతో సన్నద్ధం కాలేకపోతున్నామని, సమయం కావాలని నిరుద్యోగులు కోరడంతో అప్పటి తొలిసారి గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసింది. ఆ తర్వాత 2023 నవంబరు 2, 3 తేదీల్లో నిర్వహిస్తామని ప్రకటించింది.అయితే ఇవే తేదీల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో రెండో సారి వాయిదా పడ్డాయి. మరోసారి 2024 జనవరి 6, 7 తేదీలకు పరీక్ష తేదీలు మారాయి. ఎన్నికల అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం టీజీపీఎస్సీకి కొత్త బోర్డును ఏర్పాటు చేసి, రాత పరీక్షల తేదీలను మూడోసారి మార్చింది. ఆగస్టు 7, 8 తేదీలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అయితే డీఎస్సీ, ఇతర పోటీ పరీక్షల నేపథ్యంలో మూడోసారి కూడా పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేయడంతో డిసెంబరులో నిర్వహిస్తామని తాజాగా వెల్లడించింది. ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు సర్కార్ ముందుకొచ్చింది

# మెగా రక్త దాన శిబిరం

**విశ్వంభర, హైద్రాబాద్ :** మదర్ థెరిస్సా 114 వ జయంతి సందర్భంగా తలసేమియా బాధితుల కోసం మదర్ తెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకరయ్య ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఎల్బీనగర్ లో సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ వెల్ ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా విశ్రాంత హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్, గౌరవ అతిథిగా టిపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువకులు, కాలనీ వాసులు, సంఘ సేవకులు రక్తదానం చేయగా, వారిని జస్టిస్ చంద్రకుమార్, ఉప్పల శ్రీనివాస్ గుప్తాలు అభినందించారు. అన్ని దానాల కల్ల రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం వల్ల మనం ఒకరి ప్రాణాలు కాపాడిన వార మవుతామని అన్నారు. మన భారతదేశంలో ప్రతిరోజు 12000 తలసేమియా బాధితులు సకాలంలో రక్తం అందకపోవడం వల్ల చనిపోతున్నారని, అలాంటి వారికి అండగా నిలిచేం దుకు చేపూరి శంకరయ్య ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నా రు. ఇలాంటి రకదాన శిబిరాలను మరిన్ని చేపట్టాలని వారు కోరారు. సభా అధ్యక్షులు సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్. కోయి కోటేశ్వరావు, అడిషనల్ ట్రాఫిక్ సిఐ నాగ మల్లు, హైకోర్టు న్యాయవాది కాజా శ్రీనివాస్, పెంటపాటి కృష్ణ ఆదిశేషు, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు వాస్తు నిపుణులు పి. నాగిరెడ్డి, యోగా ట్రైనర్ కొంగరి నరసింహారావు, అంబే ద్కర్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగం శివశంకర్, ఎస్సీ ఆర్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఏ వెంకట్ రెడ్డి, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ అధ్యక్షుడు నీట్టుకృష్ణ, ప్రధాన కార్యదర్శి శిరీష సారీస్ శిరీష గోగినేని, ప్రొపరేటర్, సొసైటీ సభ్యులు చేపూరి. సునీత, గంజి వెంకటేశం, చైతన్య, అశోక్, సందీప్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైద్య బృందం డా.అశోక్ రెడ్డి, రామకృష్ణ, విజయ్, రమణ , కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన కార్యక్రమం విజయవంతం చేశారు.








**చిన్ని కృష్ణుని రూపంలో చిన్నారులు**










# ఎల్ఆర్ఎస్ స్కీంను ఉచితంగా అమలు చేయాలి

**విశ్వంభర ,తెలంగాణ బ్యూరో :** ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, ఇప్పుడు అధికారులకు టార్గెట్లు పెడుతూ ప్రభుత్వం ప్రజలను వేధింపులకు గురిచేయడం దారుణమని మాజీమంత్రి, బీఆర్?ఎస్? శాసనసభ్యుడు హరీశ్?రావు మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని కోరుతూ ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం బహిరంగలేఖ రాశారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పూర్తి ఉచితంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతన్నలు ఆవేదన చెందుతున్నారని, మరోవైపు విష జ్వరాలతో సామాన్య ప్రజలు ఆసుపత్రుల పాలై, ఖర్చులు భరించలేక అల్లాడుతున్నారని ?లేఖలో పేర్కొన్నారు. ఇలాంటి ప్రధాన సమస్యలను పరిష్కరించి ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం, ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయాలని కలెక్టర్ స్థాయి నుంచి పంచాయతీ కార్యదర్శి వరకు యంత్రాంగంపై తీవ్ర ఒత్తిడి చేస్తోందని హరీశ్?రావు మండిపడ్డారు. పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు నిత్యం ఫోన్లు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారని, ఫీజులు చెల్లించకుంటే లే అవుట్లు రద్దు చేస్తామంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారని మాజీ మంత్రి పేర్కొన్నారు. డిమాండ్ నోటీసులు ఇస్తూ టార్గెట్లు పెట్టి మరీ మొత్తం రూ.15 వేల కోట్లు వసూళ్లు చేయాలని ఆదేశాలివ్వడం ప్రజల రక్త మాంసాలను పీల్చడమేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం, ఎల్ఆర్ఎస్ (భూముల క్రమబద్ధీకరణ) పథకాన్ని పూర్తి ఉచితంగా అమలు చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. ఒకవైపు రుణమాఫీ కాక, రైతు బంధు రాక రైతన్నలు ఆవేదన చెందుతుంటే, మరోవైపు విషజ్వరాలతో సామాన్య ప్రజలు తల్లడిల్లుతున్నారని పేర్కొన్నారు.

**నాడు ఫ్రీ అని, నేడు ఫీజు అంటున్నారు :**

ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అని నాడు చెప్పి, ఇవాళ ప్రజలను ఎందుకు దోపిడీ చేస్తున్నారో సమాధానం చెప్పాలని హరీశ్?రావు డిమాండ్ చేశారు. నాడు ఫ్రీ అని, నేడు ఫీజు అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు దాచుకున్న సొమ్మును నిలువునా దోచుకునే కుట్ర చేస్తున్నారని ఆయన ఆక్షేపించారు. అపుడు ఎల్?ఆర్?ఎస్?కు ఫీజు వద్దని, ఇప్పుడు అధికారంలోకి రాగానే అదే ఎల్?ఆర్?ఎస్?తో దందా చేస్తున్నారా? అని ప్రశ్నించారు. అప్పుడు కట్టొద్దని, ఇప్పుడు కాటు వేస్తారా అని నిలదీశారు. ఎల్ఆర్ఎస్?పై గతంలో రేవంత్ రెడ్డితో పాటు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి చేసిన వ్యాఖ్యలను లేఖలో పొందుపరిచారు. ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలంటూ కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి ఏకంగా హైకోర్టుకు వెళ్లారని, ఎన్నికల్లో గెలిచేందుకు ప్రజలను మభ్యపెట్టి రెచ్చగొట్టేలా బహిరంగ సభల్లో ఊదరగొట్టారని హరీశ్?రావు గుర్తు చేశారు. ఎన్నికలు పూర్తి కాగానే మాట మార్చి ఎల్ఆర్ఎస్?పై ఫీజులు వసూలు చేయాలని నిర్ణయం తీసుకోవడం రెండు నాలుకల ధోరణికి అద్దం పడుతోందని మండిపడ్డారు.




రాష్ట్రంలో ఉన్న పేద, మధ్య తరగతి ప్రజలపైన రూ.15 వేల కోట్ల మేర ఎల్ఆర్ఎస్ ఛార్జీల భారం వేయడం పాలనలో, హామీల అమలులో డొల్లతనానికి నిదర్శనంగా నిలుస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు.

**ఒక్క రూపాయి కూడా కట్టొద్దు :**

ప్రజా పాలన అని డబ్బా కొట్టుకుంటున్న వారికి పాతిక లక్షల దరఖాస్తుదారుల కుటుంబాల ఆవేదన కనిపించడం లేదా అని మాజీ మంత్రి హరీశ్?రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఇచ్చిన హామీ ప్రకారం, పూర్తి ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని బీఆర్?ఎస్? పక్షాన డిమాండ్ చేశారు. మాట తప్పిన ప్రభుత్వానికి చెంపపెట్టుగా ఏ ఒక్కరూ ఒక్క రూపాయి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి ఎల్ఆర్ఎస్?ను ఉచితంగా అమలు చేయించే బాధ్యతను బీఆర్?ఎస్? తీసుకుంటుందని హరీశ్?రావు స్పష్టం చేశారు.

# కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**విశ్వంభర కరీంనగర్:** కరీంనగర్ మేయర్ తన వ్యక్తిగత పర్యటన కోసం విదేశాలకు వెళ్లారు. నిబంధనల ప్రకారం మేయర్ దేశం దాటి పోయినపుడు స్థానికంగా పాలన పరమైన వ్యవహారాల కోసం డిప్యూటీ మేయర్ కు ఇంచార్జ్ గా నియమించాలి. మేయర్ కనుక పదిహేను రోజులపాటు తన విధుల నుండి దూరంగా ఉండాల్సిన అవసరం వచ్చినప్పుడు మున్సిపల్ చట్టం 2019 ప్రకారం సెక్షన్ 34 (2)లో ఇంచార్జ్ ఇవ్వాలని స్పష్టంగా ఉంది. కానీ రాజకీయ పరమైన కుట్రలో భాగంగానే డిప్యూటీ మేయర్ కు ఇంచార్జ్ బాధ్యతలు ఇవ్వడం లేదు. డిప్యూటీ మేయర్ బీసీ వర్గానికి చెందిన మహిళ కాబట్టి ఈ రాజకీయ వివక్ష గురిచేయడం ప్రజాస్వామ్యంలో మంచి పరిణామం కాదు. దీనిపైన బీసీలు స్పందించాలి కాబట్టే కరీంనగర్‌లో ఉన్న బీసీ సంఘాలు, బీసీ కుల సంఘాల నాయకులుగా ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నాం అని బిసి సంఘాల నాయకుల రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరి ప్రసాద్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్‌లు అన్నారు. కరీంనగర్ లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలిక సంస్థ మేయర్ ప్రభుత్వానికి లేదా జిల్లాకలెక్టర్‌కి సమాచారం లేకుండా అమెరికా పర్యటన వెళ్లడాన్ని బీసీసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ నగరపాలిక సంస్థలో ఒకబీసీ మహిళకు వివక్ష జరుగుతున్న విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి ఇంచార్జ్ మేయర్‌గా తక్షణమే నియమించాలి, లేదా ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా పోయిన మేయర్ వెంటనే ఇండియాకు రప్పించాలి. ప్రజలు జ్వరాలు, వర్షాలతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలను గాలికి వదిలేసి విదేశాలకు వెళ్లిన మేయర్ ను వెంటనే రప్పించాలని వారు అన్నారు. లేనిపక్షంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలతో, కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుట్లశంకర్, బీసీ విద్యార్థి సంఘం పెంట అజయ్‌పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గారిగే కోటేశ్వర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొట్టే రమేష్, బీసీ సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ చట్ల తిరుపతి ఉన్నారు.



# విస్తృత తనిఖీలు



**విశ్వంభర, మెట్‌పల్లి:** మెట్ పల్లి బస్టాండ్ లో డాగ్ స్కాడ్, మెటల్ డిటెక్టర్లతో విస్తృత తనిఖీలు చేపట్టారు. డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్ప రాజు, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కలసి బస్టాండ్‌లో గల ప్రతి భ్యాగును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానస్పదంగా కనిపించిన వారి పూర్తి వివరా లను అడిగి తెలుసుకున్నారు. అలాగే బస్సులో ప్రయాణిస్తున్న వారి ప్రతిభ్యాగ్ ను డాగ్ స్క్వాడ్ పరిశీలించారు. క్యాంటీన్, కొరియర్ సెంటర్లో అణువణు తనిఖీ చేశారు. ఈ విషయమై డీఎస్పీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బస్టాండ్ ను తనిఖీ చేసినట్టు తెలిపారు. అక్రమంగా గంజాయి రవాణా చేసినట్లు తెలిసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ వెల్లడించారు. మహారాష్ట్ర నుండి నిజామాబాద్ నిర్మల్ నుండి కార్గో సర్వీస్ ద్వారా ఇతర వాహనాల ద్వారా జగిత్యాల జిల్లాకు తరలిస్తున్నట్టు పక్కా సమాచారం మేరకు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టడం జరిగిందని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చట్టవిరుద్ధ కార్యక్రమాలు ఎవరు చేసిన ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకోబడతాయని డీఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు.

## పోచమ్మ ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



**విశ్వంభర, కడ్తాల్:** గ్రామ దేవత పోచమ్మ ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండి అందరూ ఆయురారోగ్యాలతో చల్లంగా జీవించే విధంగా ఆ తల్లి చూడాలని డీసీసీబీ డైరెక్టర్, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. సోమవారం కడ్తాల గ్రామంలోని పోచమ్మ బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని వేషాధారణ, ఫలహారం బండి శివసత్తులతో ఘటం మాత బోనం తదితర కార్యక్రమలు నిర్వహించారు. అనంతరం మహిళలు శివాలయం నుండి పురవీధుల గుండా బోనం కుండ నెత్తిన పెట్టుకొని ఊరేగించి గ్రామదేవతకు బోనం సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొల్ల సత్యం యాదవ్, ఎం. మల్లేష్ గౌడ్, చేగురి రాములు, ఏం కార్తీక్ ముదిరాజ్, వి. రాంచందర్ నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, నాయకులు పాలాది ఆంజనేయులు, పిప్పళ్ళ వెంకటేష్, గుడే రాములు, చేగూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిసా సేవలు మానవాళికి ఆదర్శం

### రెవ డా. గ్లోరీ ఆనంద



**విశ్వంభర, బషీర్ బాగ్:** మదర్ థెరిస్సా సేవలు మానవాళికి ఆదర్శం అని రెవ డాక్టర్ గ్లోరీ ఆనంద అన్నారు. సోమవారం సికింద్రాబాద్ మదర్ థెరిస్సా విగ్రహం వద్ద మదర్ థెరిస్సా ఫౌండేషన్, బేస్ విజన్ ఎంజీవో నెట్ వర్క్ చైర్మన్ డా. ఎడ్వార్డ్ సామ్యూల్ ఆధ్వర్యంలో హైకోర్టు అడ్వాకెట్ గ్లోరీ ఆనంద్, కె10 న్యూస్ ఎం ఎస్ ప్రశాంతి, రెవరెండ్ ఏనోకు గోరంట్ల, సోలమన్ సౌందర్య కుమార్, జాకబ్ రాజ్, అడ్వాకెట్ పద్మ, పాస్టర్లుచిట్టిబాబు, క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి జెరూషలేము మత్తయ్య లు మదర్ థెరిస్సా 114 జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, పేదలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం గ్లోబల్ గ్లోరియస్ మినిస్ట్రీ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం థెరిస్సా విగ్రహ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి మదర్ సేవలు భవిష్యత్తు తరాలు తెలుసుకొనేలా ఫోటో గ్యాలరీ, సందర్శకులకు మంచినీటి వసతి, ప్రార్థనలకు వేదిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎండోమెంట్ జడ్జి పూజలు



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని ఎండోమెంట్ ట్రిబునల్ కోర్టు జడ్జి మంద వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు. అనంతరం ఆలయ కార్య నిర్వహణాధికారి మారుతి స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించినారు. అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందజేశారు.శ్రావణమాసం సోమవారం సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూ లైన్ లలో నిల్చొని దర్శించుకున్నారు. గోదావరిలో స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకాలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో తగిన ఏర్పాట్లు చేశారు.

## రన్నింగ్‌లో సత్తా చాటిన అక్షయ రెడ్డి




**విశ్వంభర, బడంగ్‌పేట్:** స్కూల్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిదవ ఓపెన్ నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 పోటీలు రాజస్థాన్ లో నిర్వహించారు. ఈ పోటీలలో తెలంగాణ నుండి హైదరాబాద్ బడంగ్ పేటకు చెందిన సామల అక్షయ రెడ్డి రన్నింగ్ లో ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని గెలుచుకుంది. ఈ సందర్భంగా కోచ్ మహమ్మధి బేగం కు, తండ్రి సామల శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అక్షయ రెడ్డి మాట్లాడుతూ మొదటి ప్రైజ్ గెలుచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం తరపు నుండి దేశానికి ప్రాతినిధ్యం వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఆదర్శంగా నిలుస్తున్న హెడ్ కానిస్టేబుల్

విశ్వంభర, సూర్యాపేట : 16 ఏండ్ల కాలంలో 34 సార్లు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను నిలిపి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు సూర్యాపేటకు చెందిన హెడ్ కానిస్టేబుల్ పాలెల్లి రమేష్. ఏ పాజిటివ్ రక్తం కావాల్సిన వారికి అందుబాటులో ఉంటూ అత్యవసర సమయాల్లో రక్తదానం చేస్తూ తన వంతు సమాజ చేస్తున్నారు. కరోన సమయంలో ఒకే ఏడాదిలో నాలుగు సార్లు రక్తదానం చేయగా రక్త కొరత లేకుండా సోషల్ మీడియాలో అన్ని రకాల



గ్రూప్ లకు చెందిన వివిధ వర్గాలకు చెందిన వారితో గ్రూప్ ఏర్పటూ చేసి రక్తదానం చేసేందుకు నిత్యం అందుబాటులో ఉండే విదంగా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విదంగా ప్రతి సంవత్సరం అనాథ పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ అందిస్తూన్నారు. అంతే కాకుండా ఇంటింటికి తిరిగి పాత బట్టలను సేకరించి అనాథ ఆశ్రమంలో ఉన్న వారికి అందించి తన దాతృత్వాన్ని చాటుతున్నాడు. ఖాళీ సమయాల్లో వంట చేస్తూ వచ్చిన ఆదాయంతో చదువుకోలేని పేద పిల్లలను చదివిస్తూన్నారు. అవయవ దానంపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చేలా తన వంతు కృషి చేస్తున్నారు. హైదరాబాద్ కు చెందిన జీవన్ ధర్ సంస్థకు తన మరణాంతరం అవయవాలను దోనెట్ చేసేందుకు అగ్రిమెంట్ సైతం అందించారు రమేష్. సేవా కార్యక్రమాలు చేస్తున్నకు డిపార్ట్మెంట్‌లో కానీ , స్థానికులు, బంధువులు తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు.

# బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎర్రోళ్ల రాఘవేందర్



**విశ్వంభర,కడ్తాల్:** బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఐక్యవేదిక అధ్యక్షుడు కడ్తాల్ గ్రామ నివాసి ఎర్రోళ్ల రాఘవేందర్ ను మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్, స్థానిక నాయకులతో కలిసి పూలమాలతో సన్మానించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు. జాతి కోసం జాతి జనుల బాగోగుల కోసం తమకు వీలైనంతగా కృషి చేయాలని సూచించారు. మాజీ ఎంపీపీ సువాలి పంతు, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఎంపీటీసీ ప్రియరమేష్ నరసింహ, లాయక్ అలీ, రమేష్ మహేష్, రామకృష్ణ, అంజి గోపాల్, రాజు నాయకులు పాల్గొన్నారు.



విశ్వంభర, ఎల్బీనగర్ ఆర్కేపురం డివిజన్‌లో రాధా వేషధారణలో ఆరాధ్య కృష్ణ



ఎల్బీనగర్ శ్రీకృష్ణ వేషధారణలో చిన్నారి

## కొత్త చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### తెలంగాణ హైకోర్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు జే. శ్రీనివాస్



**విశ్వంభర, ఆమనగల్లు:** బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు తెర పడిందని భారత న్యాయవ్యవస్థలో మూడు కొత్త నేర చట్టాలను భారత ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలంగాణ హైకోర్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు జే. శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆమన గల్లు, కడ్తాల్ మండల కేంద్రాల్లో ఆయన పర్యటించారు. పురస్కరించుకొని జె. శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల మండలాల సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి అయ్యా సాగర క్షేత్రంలోని వీరభద్ర స్వామి ఆలయంలో, మైసిగండి గ్రామంలోని మైసమ్మ ఆలయంలో మైసమ్మ దేవతను దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ పూజారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం ఇలాంటి చట్టాలు అమలులోకి వచ్చాయని ప్రజలు ఈ చట్టాలపై క్షుణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ పోలీసులు ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు కూడా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు.

## విషజ్వరాలపై చర్యలు తీసుకోవాలి

### రోగులను పట్టి పీడిస్తున్న ప్రవేట్ ఆసుపత్రులు



**విశ్వంభర, కరీంనగర్:** జిల్లాలో విస్తరిస్తున్న విషజ్వరాలు, మలేరియా,డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యా తదితరాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని, డాక్టర్‌లను అందుబాటులో ఉంచేవిధంగా అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఒక్క ప్రకటన విడుదల చేస్తూ జిల్లా కలెక్టర్ , జిల్లా వైద్య అధికారులను కోరారు. ప్రయివేట్ ఆసుపత్రులకు వస్తున్న రోగుల నుండి ఇస్తానుసారంగా ఫీజులు వాసులు చేస్తున్నారని వీటిపై నియంత్రణ పెట్టాలని కోరారు. బండారి శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యాతో పాటు విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయనీ అన్నారు. చర్యలు చేపట్టి ఇబ్బందులు లేకుండా ఎమర్జెన్సీ పరికరాలను అందుబాటులో ఉంచాలని కోరారు.

# హైడ్రా పేరుతో పేదలను భయపెట్టొద్దు : ఎమ్మెల్యే కృష్ణారావు

**విశ్వంభర, కేపీహెచ్‌బీ కాలనీ:** రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం తగదని, కక్షసాధింపు చర్యలతో కాకుండా..రాజకీయాలకు అతీతంగా చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకుంటే పూర్తిగా సమర్థిస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నగరంలోని చెరువుల పరిరక్షణ కోసం చర్యలు చేపట్టడం మంచి ఆలోచన అన్నారు. గొలుసుకట్ట చెరువులు, నాళాలపై ఆక్రమణలను తొలగించి అభివృద్ధి చేయాలని కోరారు. చెరువులలో భూమి పట్టాదారులకు అన్యాయం చేయొద్దని, చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లను పక్కాగా గుర్తించాలని, పట్టాదారులకు టీడీఆర్ ఇచ్చి..ఆ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు.కూకట్‌పల్లిలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మైసమ్మచెరువులో రాజీవ్‌గాంధీ నగర్ వెలిసిందని, అక్కడ నివసిసస్తున్న నిరుపేదలకు ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పాలన్నారు. మున్సిపల్, హెచ్ఎండీఏ అనుమతులతో నిర్మించిన భవనాలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, సామాన్యులు బ్యాంకులలో లోన్‌లు తీసుకుని ప్లాట్స్‌ను కొనుగోలు చేశారని, ఇప్పుడు ఆ ఇండ్లు చెరువులో ఉన్నాయని కూల్చివేస్త కొన్నవారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.చెరువులను బాగు చేయాలనుకుంటే..నగరంలోని నియోజకవర్గాల వారీగా నోడల్ ఆఫీసర్లను నియమించి స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్థులను చేస్తూ ప్రజలకు అన్యాయం జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి చెరువు పరిసరాలలో 40 ఏండ్ల క్రితం ఏర్పడిన కాలనీలోదేవాలయానికి, శ్మశానవాటికకు నోటిసులు ఇచ్చారని చెరువులు, నాలాల అభివృద్ధిలో గూడుకోల్పోయే పేదలకు ఇండ్లను కేటాయించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**విశ్వంభర, సరూర్ నగర్:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని శ్రీ రామ కృష్ణ పురం కాలనీలో శ్రీ కృష్ణా జన్మాష్టమి సందర్భంగా అబిడ్స్ ఇస్కాన్ ప్రతినిధులు నరసింగ్ రావు, శ్రీనివాస్, ఐటీడీఈఎస్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ నరహరి, గణేష్ బాబు ఆధ్వర్యంలో జన్మ అష్టమి, ఉట్టి కొట్టుట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలని శ్రీకృష్ణుని గోపికల వేషధారణ వేయించి ఎంతో ఆనందపడతారని అన్నారు. నిర్వా హకులు రామారావు, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణమ్మ, మునిపల్లి శ్రీనివాస్, నీలిమ, రాధ, స్వర్ణ లత, అర్చన, పుష్ప, స్వర్ణ, సురేఖ,భరత్,భరద్వాజ్,భగత్, గోవింద్ మల్లేష్, సుజాత, సరిత, యాకయ్య, బాబు పాల్గొన్నారు.

## గురుకులాల్లో మారిన పనివేళలు సవరించాలి




**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రం లోని గురుకుల పాఠశాలల పనివేళలను ఇటీవల సవరించారు. ఈ పనివేళలు శాస్త్రీయంగా లేవని, విద్యార్థులను మానసికంగా తీవ్ర వత్తిడికి గురిచేసేవిధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తమౌతున్న నేపథ్యంలో ఈ దోమలగూడలోని యు టీ ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో గురుకులాల నూతన పని వేళలు -విద్యార్థులపై ప్రభావం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యు టీ ఎఫ్, టీ పీ టీ ఎఫ్, డీ టీ ఎఫ్, గురుకుల విద్యాలయాల సంఘాలు, బాలల హక్కుల సంక్షేమ సంఘం, ఫీ డీ ఎస్ యూ, ఎస్ ఎఫ్ ఐ, పౌర స్పందన వేదిక తదితర సంఘాలు పాల్గొన్నాయి. సమావేశంలో బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా. గుండు కిష్టయ్య, ఇంజమూరి రఘునందన్ మాట్లాడుతూ గురుకులాల్లో మారిన పనివేళలు విద్యార్థుల కోణంలో చూడాలని విద్యార్థుల మానసిక స్థాయికి తగిన విధంగా ఉండేలా ఈ పని వేళలు సవరించాలని, అదే సందర్భములో గురుకులాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, గురుకులాలన్నిటికి స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

## మావోయిస్టు పార్టీ సభ్యురాలు రాధను పార్టీ శ్రేణులు హత్య చేయడం దారుణం

### తీవ్రంగా ఖండించిన ఉభయ రాష్ట్రాల మానవ హక్కుల వేదిక సంస్థలు



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్, కాప్రా ప్రాంతా నికి చెందిన దళిత మహిళ, మావోయిస్టు పార్టీ సభ్యురాలు పల్లెపాటి రాధను ఇన్ఫార్మర్ అన్న ఆరోపణతో, మావోయిస్టు పార్టీ శ్రేణులు హత్య చేయడం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇది మానవీయత కొరవడిన చర్యగా గర్హిస్తూ, ఈ సంఘటనను ఉభయ రాష్ట్రాల మానవ హక్కుల వేదిక సంస్థలు తీవ్రంగా ఖండిస్తున్నాయి అని ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్. జీవన్ కుమార్, ఏ. చంద్ర శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. తిరుపతయ్య తెలిపారు. ఆరెళ్ల క్రితం ఇంట్లో నుండి వెళ్లిపోయి మావోయిస్టు పార్టీలో చేరిందని, గత కొంత కాలం క్రితం పార్టీ నుండి బయటికి వచ్చి కుటుంబంతో మామూలు జీవితం గడుపుదామని నిర్ణయించుకున్నానని తెలియ చేసిందని కుటుంబ సభ్యులు చెప్పినట్టు పత్రికలో వార్త వచ్చింది. తమ కుటుంబంలో కలిసిపోవడానికి వస్తుందన్న సంతోషంతో ఉన్న తమకు తమ కూతురు అన్యాయంగా పార్టీ శ్రేణుల చేతిలో హత్యకు గురికావడం చాలా దారుణం అని తల్లీ, సోదరులు చెప్పినట్టు పత్రికలతో అన్నారు. ఆమె పార్టీకి నష్టం కలిగించి ఉంటే ఆమెను పార్టీ నుండి బహిష్కరించే పద్ధతి ఉన్నప్పటికీ ఆమెను హత్య చేయడం అన్యాయం.మానవీయ సమాజ నిర్మాణం కోసం పని చేస్తున్నామని చెప్పుకునే మావోయిస్టులు భవిష్యత్తులో ఇటు వంటి చర్యలకు పూనుకోకుండా, ఉండాలని ప్రజలు, ప్రజా సంస్థలు కోరుతున్నాయి.

## ఉత్తమ నాట్యకారిణి అవార్డు అందుకున్న బిందుశ్రీ



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** హైదరాబాద్ రవీంద్ర భారతిలో మైథిలి ఆర్ట్ అసోసియేషన్ వారు నిర్వహించిన అవార్డు ఫంక్షన్ లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన తండ పాండు కళ్యాణిల కూమార్తె బిందుశ్రీ కీ ఉత్తమ నాట్య కారిణిగా అవార్డు, ప్రశంసా పత్రంను అందుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిందుశ్రీ నాట్య గురువు రమేష్ రాజ్, భిందుశ్రీ తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద హైస్కూల్లో జన్మాష్టమి వేడుకలు



**విశ్వంభర, రామన్నపేట:** స్థానిక రామన్నపేట మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్లో జన్మా ష్టమి వేడుకలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినీ, విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో చూపరులని అలరించారు. అలాగే ఈ పర్వదినం సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాట శాలకు చెందిన పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ, నేటి తరం విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతం అందరూ తెలుసుకోవాలని, ఆభగవంతుడి అడుగుజాడల్లో అందరూ నడుచుకో వాలని పేర్కొన్నారు. వెలిమినేటి మల్లేష్, అస్మా, నాగరాజు, సునీత, శాంతి, సుధారాణి, అనిత, ముత్యాలు, ధనలక్ష్మి, మమత, పావని, వెంకట్ కాంబ్లీ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**విశ్వంభర, రామన్నపేట:** రామన్నపేట మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు బాలకృష్ణుని, గోపికల వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఉట్ల పండుగలో విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొని ఉట్లు కొట్టి, వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, ఉపాధ్యాయులు మురళి, రషీద్, శ్రీనివాస్, నరేష్, ప్రవీణ్, జానకి, పునందాస్, ఉమా రాణీ, వినోద, మహాలక్ష్మి, విజయలక్ష్మి, మానస, మమత, అస్మా, ఫారియా, సుమయా, శ్రావణి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలి

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శ్రీరామ్ నాయక్ వినతి



**విశ్వంభర, నారాయణపూర్:** రాధా నగర్ తండా నుంచి సిత్యా తండా వరకు దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కాంగ్రెస్ గిరిజన నాయకుడు కరెంటోతూ శ్రీరామ్ నాయక్ కోరారు. హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో కలిసి తండా సమస్యలపై వినతి పత్రం అందజేశారు. గత 15 సంవత్సరాల క్రితం రాధానగర్ తండ బీటీ రోడ్ నుంచి సీత్య తండా వరకు వేసిన సీసీ రోడ్డు దెబ్బతిని పోయిందని. గుంతలు గుంతలుగా ఏర్పడి తండా ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ రోడ్డుకు మరమత్తులు చేయుటకు నిధులు మంజూరు చేసి రోడ్డు బాగు చేయాలని కోరారు. అదేవిధంగా రాధా నగర్ తండా నుండి పెదవాగు వరకు నియోజవర్గ అభివృద్ధి నిధుల నుండి మంజూరైన డ్రైనేజీ పనులు ప్రారంభించాలని బడి తండా నుంచి పెద్దవాగు వరకు డ్రైనేజికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వీటితోపాటు తండాలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలోమాజీ సర్పంచులు కాట్రోతూ సాగర్, జరుపుల జగన్, కరెంటోతూ రవి నాయక్, విజయ్ తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, కామారెడ్డి:** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిర్మిస్తున్న 300 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో కరెంట్, డ్రైనేజీ, ఇతర మౌళికసాదుపాయల పనులను వెంటనే పూర్తీ చేయాలని ఆదేశించారు. ఇండ్లను పూర్తిచేయడానికి మరో సుమారు 40 లక్షల నిధులు కావాలని అధికారులు కోరగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ (ఎస్.డీ.ఎఫ్) సోమవారం జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా నిజమైన లబ్దిదారులకు 300 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మరో 15 నుండి 20 రోజులలో అందజేస్తాం అని తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారితో ఏఈ, డీఈ, మున్సిపల్ అధికారులు, సంబధిత కాంట్రాక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




కామారెడ్డి పట్టణం పాత బస్టాండ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ యశోద షుగర్, దంత వైద్యాశాలను సోమవారం ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ.

## ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి



**విశ్వంభర, మహబూబాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో కోతులు, కుక్కల సమస్య తీవ్రమైందన్నారు. కోతులు కూరగాయలు, పండ్ల తోటలు, పొలాలను నష్టపరుస్తు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలు చిన్న పిల్లలు, వృద్ధుల పైన దాడులు చేస్తున్నాయని, ఇప్పటికే రాష్ట్రంలో 342 కేసులు నమోదయ్యాయన్నారు. కోతుల బెడతను ప్రభుత్వం ఆశామాషీగా తీసుకుంటే జనజీవనం, వ్యవసాయ రంగం అధోగతి పాలవడం ఖాయమన్నారు.ప్రభుత్వం రాజకీయం చేయకుండా కోతులు, కుక్కల సమస్యకు తక్షణ పరిష్కార మార్గాలను చూపాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో దోమలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని, అనేక మంది డెంగ్యూ, మలేరిమా, చికెన్ గున్యా వంటి విష జ్వరాల బారిన పడుతున్నారని, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ రోగులతో కిక్కిరిసి పోతున్నాయన్నారు. నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టి గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించిన తరువాతే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహించి ఓట్లు అడగాలని రవీందర్‌రావు అన్నారు.

## గుర్తుతెలియని వృద్ధుని మృతదేహం



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గండి మైసమ్మ నుండి మేడ్చల్ వెళ్లే దారిలో పెద్ద మసీదు ముందు గుర్తుతెలియని వృద్ధుని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనస్థలానికి చేరుకొని, మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని, గాంధీ మార్చరికి తంలించారు, కేసు నమోదు చేసుకొని దుండిగల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నీచానికి పాల్పడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

## భూ బాధితుడు మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి

**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలోని అనురాగ్ యూనివర్సిటీకి సంబంధించిన నీలిమ మెడికల్ కాలేజీ వద్ద భూమి బాధితుల మధ్య పల్లా రాజేశ్వర్ రెడ్డి బంధువుల మధ్య సోమవారం గొడవ జరిగింది. భూ బాధితుడు కుంట్లూరు మాజీ సర్పంచ్ మీడియాతో మాట్లాడుతూ సర్వేనెంబర్ 796 లో 11 ఎకరాల భూమికి లంబాడీలు భూ యజమానులకు గతంలో ఈ భూమిలో ప్లాట్లు ఉన్నాయి. పల్లారాజేశ్వర్‌రెడ్డి ప్లాట్లు చేసుకున్నాడు, నీలిమ మెడికల్ కాలేజీ వద్ద ఉన్న కుంట్లూరు మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ప్లాటును పల్లా రాజేశ్వర్ రెడ్డి కబ్జా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డితెలిపారు.ఎన్నిసార్లు మాట్లాడిన నేను మీకు ప్లాటు ఇస్తా అని మాట ఇచ్చారు. కానీ ఇప్పుడు మాట మార్చి ఆ ప్లాటును కబ్జా చేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుకున్నాడని తెలిపారు. చివరకి మా భూమి ఎప్పుడు ఇస్తావని అడుగుతే ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరిస్తూ వస్తున్నాడని బాధితుడు మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి అన్నాడు. మీడియాతో మాట్లాడుతున్న సమయంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి




బంధువులు నాకు ప్రభాకర్ రెడ్డి మధ్యన కొద్దిసేపు ఘర్షణ జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గీయులను అక్కడికి నుండి వెళ్లగొట్టారని తెలిపారు.

# సీజన్ వ్యాధుల పట్ల

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్ఓ పి.శ్రీనివాస్



**విశ్వంభర, చింతపల్లి:** వర్షాకాలం కారణంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిడీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. చింతపల్లి మండలం వీటీ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించి, రికార్డులు పరిశీలించారు. డెంగ్యూ కేసుల గురించి వాకబు చేసి, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇళ్లను సందర్శించి డెంగ్యూ సోకితే బాధితులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రజలు ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. దోమల నివారణకు డ్రైనేజీల్లో మందు చల్లించాలని ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యసిబ్బందికి సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.కేసరవి, పీహెచ్సీ వైద్యాధికారి డా.వంశీకృష్ణ పీ.హెచ్.సీ సిబ్బంది వున్నారు.

# 48 గంటల్లో చేదించిన పోలీసులు



**విశ్వంభర, కత్బుల్లాపూర్:** మేడ్చల్ జిల్లా కత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గాగిల్లాపూర్ తండా 2 లో మహిళ హత్య కేసు పోలీసులు చేదించారు. సోమవారం ఓ మహిళను హత్య చేసి నిందితుడు పరారైన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 23న చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను 48 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దుండిగల్ పోలీస్ స్టేషన్లో డీసీపీ కే.కోటిరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. వివరాల ప్రకారం దుండిగల్ తండా 2 కు చెందిన జె.శాంతి (45) అదే గ్రామంలో కిరణా కొట్టు నడిపించుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఆమెకు ఒక కూతురు, భర్త కొద్దిరోజుల క్రితం చనిపోగా ఒంటరిగా ఉంటుంది. వరంగల్ జిల్లా రెవెన్యూ కాలనీ రావుల అనిల్ కుమార్(37) అల్ట్రా క్లినిక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లో పనిచేస్తూ ఆమె ఇంటి పక్కనే నెల రోజులుగా అద్దెకు ఉంటున్నాడు. ఈనెల 21న మొబైల్ చార్జర్ పోయిందంటూ గొడవపడ్డాడు, అంతటితో ఆగకుండా ఈ నెల 23న అర్ధరాత్రి ఇంట్లోకి వెళ్లి గొడవకు దిగగానే మహిళ ప్రతిఘటించడంతో ఆమెను తోయడంతో తలకు బలమైన గాయమై అధిక రక్తస్రావంతో కేకలు వేసినట్టు నిందితుడు తెలిపాడు. తప్పించుకునే క్రమంలో ఆమెను నోరు ముక్కు ముయ్యడంతో ఊపిరాడక చనిపోయినట్లు తెలిపారు. అనంతరం సొంత ఊరికి వెళ్ళిపోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా ఈ నెల 24న గాగిల్లాపూర్ లో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అరెస్టు చేసి విచారించగా నేరము ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# వేషదాణలతో ఆకట్టుకున్న చిన్నారులు



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలో ఇస్మాయిల్ ఖాన్ గూడలోని సెయింట్ పీటర్స్ శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో డైరెక్టర్ పూజా కిరణ్ రెడ్డి, చైర్మన్ జోజి రెడ్డిల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ చిన్నారులు వివిధ రకాల వేశదారణలతో కన్నుల విందుగా అందరినీ ఆకట్టుకునే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో కృష్ణుడు, గోపికల వేషధారణలతో కనువిందు చేశారు. పూజ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పండగలకు పిల్లలతోటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పిల్లలకు అవగాహన కలిగించే విధంగా, పిల్లలకు చదువుతోపాటు, సాంస్కృతి కార్యక్రమాల్లో, ఆటపాటలతో, పిల్లల మనసుకు ఆహ్లాదకరంగాఉండే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ సుగంధిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**విశ్వంభర, మెట్ పల్లి:** ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలినేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. ఈరోజు మెట్ పల్లి పట్టణంలోని దుబ్బవాడలో ఏర్పాటు చేసన కార్యక్రమంలో 40 సీసీ కెమెరాలను స్థానిక ప్రజలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. మెట్పల్లి పట్టణంలో ఈ మధ్యకాలంలో రెండు సంవత్సరాల బాలుడు కిడ్నాప్ కేసును సీసీ కెమెరాల ద్వారా గుర్తించి 16 గంటల్లోనే చేదించడం జరిగిందని అన్నారు. సీసీ కెమెరాల ద్వారా సేకరించిన సాక్ష్యాల ద్వారా నేరస్థుడు పాల్పడిన నేరాన్ని కోర్టు నిరూపించ వచ్చని అన్నారు. సీసీ కెమెరాలను ప్రధాన రోడ్డు మార్గాల్లో ఎర్పాటు చేయడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలపై తగు సమీక్షా జరిపి రోడ్డు ప్రమాదాల నివాణకు తగిన జాగ్రత్త లో తీసుకోవచ్చు అన్నారు. జిల్లా ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటులో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ యొక్క సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో కృషి చేసిన స్థానిక ప్రజలను అభినందించారు. డీఎస్పీ ఉమ మహేశ్వర రావు, మెట్ పల్లి సీ.ఐ నిరంజన్ రెడ్డి, ఎస్.ఐ లు చిరంజీవి, రాజు, కాలనీ ప్రజలు, స్థానిక వ్యాపారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి



**విశ్వంభర, మెట్ పల్లి:** మెట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో పట్టణానికి చెందిన 45 మంది లబ్ధిదారులకు 10 లక్షల 89 వేల 500 రూపాయల విలువగల చెక్కులతోపాటు మండలానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు పదిలక్షల మూడు వేల ఐదువందల విలువ గల చెక్కులను అందజేశార కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కోరుట్ల మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు 13 లక్షల 77 వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అందజేశారు.

# ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్నిక



**విశ్వంభర, ఘట్కేసర్:** ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎదగని శ్రీరాములు, వెంగళ మధుసూదన్ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ , ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప , ఉపాధ్యక్షులు సదానంద ముదిరాజు రాష్ట్ర కార్యదర్శి గుండ్ల ఆంజనేయులు సోమవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. మాకు సహకరించిన నాయకులు బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఓబీసీ జాతీయ అధ్యక్షులు డా లక్ష్మణ్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి.మరియు ఉపాధ్యక్షులు సంజయ్ గణాటి,గొంగళ్ళ మహేష్, కాలేరురామోజీ,బొడ్డు రవికి వాళ్లు ధన్యవాదాలు తెలియజేశారు.

# ట్రూ హెల్త్ ఆస్పతి ప్రారంభం

## ముఖ్య అతిధిగా మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి

**విశ్వంభర వనస్థలిపురం:** సోమవారం రోజు ఫాతుల్ గూడా ఆనంద్ నగర్ నాగోల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లిట్రూ హెల్త్ డైగ్నోస్టిక్స్ క్లినిక్ హాస్పిటల్‌ని మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ యం జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మాయొక్క లక్ష్యంమని,ప్రజలకు వున్న అందుబాటు ధరల్లో న్యూరోసర్జన్ ఆర్థోపెడిక్ట్, సైక్యట్రిక్, ఫిజియోథెరపిస్ట్ అధునాతమైన సీనియర్ డాక్టర్స్‌తోటి వైద్యం చేయబడుతుంది మా వద్ద ల్యాబ్ సర్వీ స్, మెడికల్ సర్వీస్ అందుబాటులో ఉన్నాయి హెూం సర్వీస్, హెూమ్ డెలివరీ చేయబడును ఎవరైనా హాస్పటల్‌కి రాని పరిస్థితుల్లో ఉంటే వారికి ఇంటి వద్దకు వెళ్లి వైద్యం చేయబడును రోజువారి చికిత్స జ్వరం, ఇన్ఫెక్షన్స్, తదితర సంబం ధించిన వ్యాధులు కూడా మావద్ద చేయబడునని తెలిపారు డాక్టర్ కె శ్రీజ ఆర్థో బోన్స్ స్పెషలిస్ట్ ,డాక్టర్ తిమ్మారెడ్డి ఆర్థోపెడిక్స్, డాక్టర్ టీ వి ఆర్ కె మూర్తి సీనియర్ కన్సుల్టేన్ట్, డాక్టర్ క్రిష్ణ రెడ్డి ఆర్థోపెడిక్ట్, డాక్టర్ అమీర్ పాష కన్సుల్టేన్ట్ న్యూరోసార్జెన్, డాక్టర్ జి రామక్రిష్ణ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ పి విశ్వకేశన రెడ్డి సీనియర్ కన్సుల్టేన్ట్, హాస్పిటల్ యాజమాన్యం పాల్గొనడం జరిగింది.



# గురుకులాల్లో మారిన పనివేళలు సవరించాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇంజమూరి రఘునందన్



**విశ్వంభర, చేగుంట:** తెలంగాణ రాష్ట్రం లోని గురుకుల పాఠశాలల పనివేళలను ఇటీవల సవరించారు. ఈ పనివేళలు శాస్త్రీయంగా లేవని, విద్యార్థులను మానసికంగా తీవ్ర వత్తిడికి గురిచేసేవిధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తమౌతున్న నేపథ్యంలో ఈ దోనలగూడ లోని యు టీ ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో గురుకులాల నూతన పని వేళలు -విద్యార్థులపై ప్రభావం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యు టీ ఎఫ్, టీ పీ టీ ఎఫ్, డీ టీ ఎఫ్, గురుకుల విద్యాలయాల సంఘాలు, బాలల హక్కుల సంక్షేమ సంఘం, ఫీ డి ఎస్ యు, ఎస్ ఎఫ్ ఐ, పౌర స్పందన వేదిక తదితర సంఘాలు పాల్గొన్న సమావేశంలో బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా గుండు కిష్టయ్య, ఇంజమూరి రఘునందన్ మాట్లాడుతూ గురుకులాల్లో మారిన పనివేళలు విద్యార్థుల కోణంలో చూడాలని విద్యార్థుల మానసిక స్థాయికి తగినవిధంగా ఉండేలా ఈ పనివేళలు సవరించాలని, అదే సందర్భములో గురుకులాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, గురుకులాలన్నిటికి స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**విశ్వంభర, షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కోమరబండ గ్రామంలో సోమవారం శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామీ దేవస్థానంలో శ్రావణమాసం సోమవారం సందర్భంగా స్వామివారికి ఉదయం ప్రత్యేక అభిషేకం 11 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం తదుపరి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏ శేఖర్ మరియు రమేశ్ రావు పంతులు ,దేవస్థాన ఈ ఓ శ్రీనివాసులు గ్రామస్తులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**విశ్వంభర, నారాయణపూర్:** సంస్థాన్ నారాయపురం మండల కేంద్రంలో శ్రీరాములింగేశ్వర దేవాలయం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు శ్రీ గోకుల్ గొర్రెల కాపుల సహకార సంఘం, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై జగన్ హాజరై ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామ పురవీధుల గుండా దేవుడిని ఊరేగింపు నిర్వహించడం జరిగింది సంఘం అధ్యక్షులు బచ్చనగోని గాలయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు ఉబ్బ బాలరాజు యాదవ్, కార్యదర్శి కదారి మల్లేష్ యాదవ్, సంఘం సభ్యులు సోమనబోయిన ఐలయ్య యాదవ్, జక్కుల వెంకటేశం యాదవ్, గవ్వల జంగయ్య యాదవ్, మాజీ అధ్యక్షులు అందే యాదయ్య, జక్కులయాదయ్య, యువజనసంఘం అధ్యక్షుడు సోమనబోయిన చంద్రశేఖర్‌యాదవ్, సభ్యులు బైకని నరేందర్‌యాదవ్, నరేష్ యాదవ్, సోమనబోయిన కృష్ణ కుమార్ యాదవ్, లింగస్వామి యాదవ్, నిరంజన్, గంటిల శేఖర్, జక్కుల శ్రీశైలం, గవ్వల సందీప్, యాదగిరి పాల్గొన్నారు.

## నాందేడ్ ఎంపీ వసంతరావు చవాన్ కన్నుమూత



**ముంబయి:** మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ వసంతరావ్ చవాన్ సోమవారం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎంపీని 12 రోజుల క్రితం నాందేడ్ నుంచి హైదరాబాద్‌కు విమానంలో తరలించారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు.మెదడుకు ఆక్సిజన్ లేదా రక్త ప్రసరణ సరిగా లేకపోవడంవల్ల ఆయన హైపోక్సిక్ ఇస్కీమిక్ ఎన్సెఫలోపతి అనే అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో చికిత్స తీసుకుంటూ తుదిశ్వాస విడిచారు. ఎంపీ మృతితో కిమ్స్ ఆస్పత్రి సంతాప ప్రకటన విడుదల చేసింది. 'ఈరోజు తెల్లవారుజామున 4:00 గంటలకు మా ప్రియమైన ఎంపీ శ్రీ వసంతరావు బల్వంత్‌రావు చౌహాన్ మృతి చెందారని ప్రకటించడం చాలా బాధాకరంగా ఉంది' అని పేర్కొంది.కాగా హైదరాబాద్ గచ్చిబౌలిలోని కిమ్స్ వైద్యబృందం ఎంపీ వసంతరావును కాపాడేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఆయన పరిస్థితి విషమించి మరణించారు.

## దళితుల అభ్యున్నతి విస్మరించిన కాంగ్రెస్ : మనోహర్‌లాల్ ఖట్టర్




**కురుక్షేత్ర:** కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఎప్పుడూ గందరగోళానికి గురిచేస్తుందని హరియాణ మాజీ సీఎం, కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఆరోపించారు. గతంలో ప్రజలు కాంగ్రెస్ తీరుతో గందరగోళానికి గురయ్యేవారని, కానీ దళితుల ప్రయోజనాలను కాపాడేది ఎవరో ఇప్పుడు వారికి అర్థమవుతున్నదని, వారంతా బీజేపీనే తమను కాపాడుతుందని నమ్ముతున్నారని చెప్పారు. ఖట్టర్ సోమవారం హరియాణలోని కురుక్షేత్రలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సరికొత్త రికార్డును సృష్టిస్తుందని అన్నారు. మూడోసారి హరియాణాలో బీజేపీ ప్రభుత్వం కొలువుతీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని చెప్పారు. ఈ సందర్భంగా తాను బాబా సాహెబ్ అంబేద్కర్, గురు రవిదాస్‌ను గుర్తుకు తెచ్చుకుని వారికి నివాళులు అర్పించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంతోమంది దళితులు, అణగారిన వర్గాల వారు పాల్గొన్నారని, ఈ సమావేశంలో కీలక రాజ్యాంగ అంశాలు, రిజర్వేషన్ల గురించి చర్చించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దళితులు, బీసీలు, అణగారిన వర్గాల గురించి కేవలం మాటలు మినహా వారి అభ్యున్నతికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదని చెప్పారు. దళితుల అభ్యున్నతికి పనిచేసే పార్టీ బీజేపీయేనని ఆయన పేర్కొన్నారు.

## బద్లాపూర్ లైంగిక దాడి కేసులో నిందితుడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ



**బద్లాపూర్:** మహారాష్ట్ర బద్లాపూర్ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై లైంగిక వేధింపుల ఆరోపణల్లో నిందితుడికి థానే జిల్లా కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ప్రైవేట్ స్కూల్‌లో అటెండర్‌గా పని చేస్తున్న నిందితుడి పోలీస్ కస్టడీ ముగియడంతో భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య కళ్యాణ్‌లోని మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. దీంతో కోర్టు నిందితుడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపిందని పోలీస్ అధికారి తెలిపారు. ఈ కేసులో పాఠశాల యాజమాన్యంలోని కొంతమందిని కేసులో నిందితులుగా చేర్చారు. లైంగిక వేధింపుల కోసం అటెండర్‌గా పని చేస్తున్న నిందితుడిని ఆగస్టు 17న పోలీసులు అరెస్టు చేశారు. బద్లాపూర్‌లోని వాష్‌రూమ్‌లో ఇద్దరు కిండర్ గార్టెన్ చదువుతున్న చిన్నారులపై అటెండర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఘటనపై గతవారం విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. బద్లాపూర్ స్టేషన్‌లో పది గంటల పాటు రైల్వేట్రాక్‌లపై నిరసన చేస్తూ రైళ్లరాకపోకలను అడ్డుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, పాఠశాల సైతం దాడి చేశారు. ఈ ఘటనపై విచారణకు సీనియర్ ఐపీఎస్ అధికారి ఆర్తీ సింగ్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసినట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నిరసన సందర్భంగా రైల్వేస్టేషన్‌తో పాటు బద్లాపూర్‌లోని ఇతర ప్రాంతాల్లో రాళ్ల దాడిలో కనీసం 25 మంది పోలీసులు గాయపడ్డారు.

## 2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం..

### సీస్టెప్ అధ్యయనం కీలక విషయాలు వెల్లడి

**ఢిల్లీ:** దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ కీలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40శాతం తగ్గించగలవని రెండున్నేళ్ల పాటు నిర్వహించి అధ్యయనంలో తేలింది. అంతేకాదు 2019తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పీఎం 10, పీఎం 2.5, ఎస్ఓ2, ఎన్ఓ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించారు. 2019ని బేస్ ఇయర్‌గా తీసుకొని 2030 నాటికి కాలుష్య కారకాలు ఎంత వరకు పెరుగుతాయి ? లేదా తగ్గుతాయో తెలుసుకునేందుకు అధ్యయనం ప్రయత్నించింది. అధ్యయనం ఫలితాల్లో



70శాతం కంటే ఎక్కువ నగరాల్లో రవాణా, దేశీయ ఇంధన వినియోగ సర్వేలకు వ్యతిరేకంగా ధ్రువీకరించబడ్డాయి. ఆయా నగరాల్లో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు సరైన ప్రణాళిక రూపొందించకపోతే 2030 నాటికి అత్యంత హానికమైన వాయు కాలుష్య కారకమైన పీఎం 2.5 పరిమాణం పెరుగుతుందని అధ్యయనం పేర్కొంది. వాయు కాలుష్యం తగ్గించేందుకు పరిశ్రమలు, రవాణా, నిర్మాణం, వ్యర్థాలను బహిరంగంగా కాల్చివేతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని.. తద్వారా నేషనల్ క్లీన్ ప్రోగ్రామ్ లక్ష్యాలను సాధించవచ్చని అధ్యయనం స్పష్టం చేసింది. బెంగళూరులో సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ నిర్వహించనున్న ఇండియన్ క్లీన్ ఎయిర్ సమ్మిట్ 6వ ఎడిషన్‌లో అధ్యయనం ఫలితాలకు సంబంధించిన విజువలైజేషన్ పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.

## సినీ పరిశ్రమలో బాధిత మహిళల పక్షాన నిలుస్తాం

**తిరువనంతపురం:** మళయాళ సినీ పరిశ్రమలో లైంగిక వేధింపుల ఆరోపణలు కలకలం రేపాయి. మళయాళ నటుడు సిద్ధిఖీ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని నటి రేవతి సంపత్ చేసిన ఆరోపణలపై సీపీఐ కేరళ కార్యదర్శి బినయ్ విశ్వం స్పందించారు. సీపీఐ వైఖరి సుస్పష్టమని తాము సినీ పరిశ్రమలో బాధిత మహిళల పక్షాన నిలుస్తామని చెప్పారు. మహిళల భద్రత, రక్షణ కోసం చొరవ తీసుకున్న తొలి రాష్ట్రంగా కేరళ ముందువరసలో నిలిచిందని తెలిపారు.సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులు, సమస్యలపై అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, దేశంలోనే ఈ తరహా కమిటీని ఏర్పాటు చేసిన రాష్ట్రం కేరళ అని చెప్పారు. గట్టి రాజకీయ సంకల్పం, చొరవతోనే ఇది సాధ్యమైందని అన్నారు. మళయాళ సినీ పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ వ్యవహారాన్ని నిగ్గుతేల్చేందుకు అత్యున్నత పోలీస్ కమిటీని కేరళ ప్రభుత్వం నియమించిందని ఆయన వెల్లడించారు. కాగా, మళయాళ సినీ పరిశ్రమలో లైంగిక వేధింపుల ఆరోపణలపై కేరళ గవర్నర్ అరిఫ్ మహ్మద్ ఖాన్ స్పందించారు. నిర్దిష్ట ఫిర్యాదులతో ఎవరైనా ముందుకు వస్తే చట్టం తన పని తాను చేస్తుందని సీఎం ఇప్పటికే ప్రకటించారని పేర్కొన్నారు. ఇప్పటివరకూ రాజ్‌భవన్‌కు ఈ దిశగా ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని చెప్పారు. మలయాళ




సినీ పరిశ్రమలో మహిళలపై లైంగిక వేధింపుల గురించి జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకంపనలు సృష్టిస్తోంది. కేరళ రిటైర్డ్ హైకోర్టు జడ్జి నేతృత్వంలో ఏర్పడిన కమిటీ మలయాళ సినీ పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ వేళ్లూనుకున్న తీరును కండ్లకు కట్టింది. ఆ కమిటీ రిపోర్టును ప్రభుత్వం ఇటీవల వెల్లడించగా సినీ పరిశ్రమలో ఈ జాఢ్యం ఎలాంటి వెర్రితలలు వేస్తోందో బయటి ప్రపంచానికి బహిర్గతం చేసింది.

## విడిపోతే పడిపోతాం

### జన్మాష్టమి వేడుకల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్



**లక్నో:** దేశ ప్రజలు కలిసికట్టుగా ఉంటేనే జాతి మనుగడ సాగుతుందని యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ అన్నారు. జన్మాష్టమి వేడుకల సందర్భంగా ఆగ్రాలో సోమవారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మనమంతా కలిసి ఉంటేనే జాతి పటిష్టంగా ఉంటుందని చెప్పారు. బంగ్లాదేశ్ సంక్షోభాన్ని ఉటంకిస్తూ మనం విడిపోతే బలహీనపడతామని వ్యాఖ్యానించారు. ఐక్యత లేకుండా మనం ఏదీ సాధించలేమని, మనం ఐక్యంగా ఉంటే విజయాలు సాధిస్తామని చెప్పుకొచ్చారు. బంగ్లాదేశ్‌లో ఏం జరిగిందో మనం చూశాం..మనం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలం విడిపోతే భంగపడతామని స్పష్టం చేశారు. బంగ్లాలో జరిగిన పొరపాట్లు ఇక్కడ పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. విడిపోతే మనం పడిపోతామని యోగి ఆదిత్యానాథ్ చేసిన వ్యాఖ్యలపై ఎస్పీ చీఫ్, యూపీ మాజీ సీఎం, ఎంపీ అఖిలేష్ యాదవ్ స్పందించారు. బంగ్లాదేశ్ అలజడిపై యోగి ఇటీవల ప్రకటన ప్రధాన మంత్రి పదవిపై ఆయన ఆశలను వెల్లడిస్తోందని అన్నారు. ప్రధాని పదవిపై తాను కన్నేశానని ఇప్పటికే పలుమార్లు యోగి ఆదిత్యానాథ్ సంకేతాలు పంపారని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. తమ విషయాల్లో ఆయన జోక్యం చేసుకోరాదని ఢిల్లీలోని అధికారులు స్పష్టం చేస్తారని తాను అనుకుంటున్నానని అఖిలేష్ పేర్కొన్నారు.

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ..

## ఆ ఏడు నియోజకవర్గాలకు అభ్యర్థులు ఖరారు



**ఢిల్లీ:** పదేండ్ల తర్వాత జరుగుతున్న జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తోంది. ఈ క్రమంలో ఏడుగురు అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ఆప్ విడుదల చేసింది. పుల్వామా నుంచి ఫయాజ్ అహ్మద్ సోఫీ, రాజ్‌పురా నుంచి ముదాసిర్ హసన్, దేవసార్ నుంచి షేక్ ఫిదా హుస్సేన్, దూరు నుంచి మోహాషిన్ షఫ్‌కత్ మీర్, దోడ నుంచి మెహ్రాజ్ దిన్ మాలిక్, దోడ వెస్ట్ నుంచి యాసిర్ షఫీ మాతో, బనిహాల్ నుంచి ముసాసిర్ అజ్మత్ మీర్ పోటీ చేయనున్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేయడం ఇదే తొలిసారి. ఇక గెలుపే లక్ష్యంగా ఆప్ తీవ్రమైన కృషి చేస్తోంది. గులాం నబీ ఆజాద్ డెమోక్రటిక్ ప్రొగ్రెసివ్ ఆజాద్ పార్టీ కూడా 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ కలిసి పోటీ చేస్తున్నాయి.మొత్తం 90 స్థానాలున్న జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల కమిషన్ ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. మొదటి దశ పోలింగ్ సెప్టెంబర్ 18న, మిగతా రెండు రౌండ్లు సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న జరగనున్నాయి. అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. కాగా, తెలుగు వ్యక్తులైన రామ్ మాధవ్, కిషన్ రెడ్డిలను ఎన్నికల ఇన్‌చార్జిలుగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది.

## సముద్రంలో మునిగిన కార్గో షిప్..

### 11 మందిని రక్షించిన కోస్ట్ గార్డ్

**ఢిల్లీ:** కార్గో షిప్ సముద్రంలో మునిగింది. ఆ నౌకకు చెందిన 11 మంది సిబ్బందిని కోస్ట్ గార్డ్ రక్షించింది. ఆపద గురించి తెలుసుకున్న వెంటనే కోస్ట్ గార్డ్ నౌకలు, డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్‌తో ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అర్ధరాత్రి వేళ అనుకూలించని వాతావరణంలో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ముంబైలో రిజిస్టర్ అయిన రవాణా నౌక ఎంవీ ఐటీటీ ప్యూమా కోల్‌కతా నుంచి పోర్ట్ బ్లెయిర్‌కు బయలుదేరింది. ఆగస్ట్ 25న సాగర్ ద్వీపానికి దక్షిణంగా 90 నాటికల్ మైళ్ల దూరంలోని సముద్రంలో అది మునిగిపోయింది. కాగా, ఆ షిప్‌లో ఉన్న 11 మంది సిబ్బంది సహాయం కోసం డిస్ట్రెస్ సిగ్నల్స్ పంపారు. లైఫ్ జాకెట్లు వేసుకుని రెండు ర్యాఫ్ట్‌లపై సహాయం కోసం ఎదురుచూశారు. చెన్నైలోని మారిటైమ్ సెర్చ్, రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్ ఆగస్ట్ 25 సాయంత్రం



డిస్ట్రెస్ సిగ్నల్‌ను ఆలస్యంగా అందుకుంది. కోల్‌కతాలోని ఇండియన్ కోస్ట్ గార్డ్ ప్రాంతీయ ప్రధాన కార్యాలయాన్ని అప్రమత్తం చేసింది. మరోవైపు కోస్ట్‌గార్డ్‌కు చెందిన నౌకలు సారంగ్, అమోఘ్‌తోపాటు డోర్నియర్ ఎయిర్ క్రాఫ్ట్‌తో అక్కడకు చేరుకున్నారు. రాత్రి వేళ సవాల్‌తో కూడిన వాతావరణ పరిస్థితుల్లో కోస్ట్ గార్డ్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. అధునాతన నైట్ సామర్థ్యం ఉన్న సెన్సార్‌లతో కూడిన డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా ర్యాఫ్ట్‌లలో ఉన్న 11 మంది సిబ్బందిని గుర్తించారు. కోస్ట్‌గార్డ్ నౌకలు వారి వద్దకు చేరుకోగా సురక్షితంగా రక్షించినట్లు కోస్ట్ గార్డ్ తెలిపింది. ఈ రెస్క్యూకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

## కూలిపోయిన శివాజీ భారీ విగ్రహం..!

**ముంబయి:** మహారాష్ట్ర సింధుదుర్గ్ జిల్లాలో ఏర్పాటు చేసిన శివాజీ భారీ విగ్రహం కూలిపోయింది. ఈ విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గతేడాది డిసెంబర్‌లో 35 అడుగులు ఉన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. మల్వాన్‌లోని రాజ్‌కోట్ వద్ద ఏర్పాటు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కూలిపోయిందని ఓ అధికారి పేర్కొన్నారు. విగ్రహం కుప్పకూలడానికి కారణాలు తెలియదని చెప్పారు. కారణాలను నిపుణులు నిర్ధారిస్తారని పేర్కొన్నారు. అయితే, గత రెండుమూడు రోజులుగా భారీ వర్షాలు, ఈదురుగాలులు వీస్తున్నాయని పేర్కొన్నారు. విగ్రహం కూలిన అనంతరం సంఘటనా స్థలానికి పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నామని, నష్టాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.నేవీ డే సందర్భంగా గతేడాది డిసెంబర్ 4న ప్రధాని నరేంద్ర మోదీ మరాఠా యోధుడు శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కోటలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. విగ్రహం కూలిన ఘటనపై ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యత లోపం కారణంగానే విగ్రహం కూలిపోయిందిన ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ వ్యవహారంపై ఎన్సీపీ (ఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి జయంతి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే విగ్రహం కూలిపోయిందని.. నాణ్యతపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఆరోపించారు. కేవలం కార్యక్రమం నిర్వహణపై మాత్రమే దృష్టి సారించిందని విమర్శించారు.ఈ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించిన మహారాష్ట్ర ప్రభుత్వం కొత్త టెండర్లు మాత్రమే జారీ చేస్తుందని.. కమిషన్లు తీసుకొని తదనుగుణంగా



కాంట్రాక్టులు ఇస్తుందని మండిపడ్డారు. శివసేన యూబీటీ ఎమ్మెల్యే వైభవ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పనుల్లో నాణ్యత లేదని విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వం తప్పించుకోవచ్చని.. ఈ వ్యవహారంలో బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర మంత్రి దీపక్ కేసర్కర్ మాట్లాడుతూ విగ్రహం కూలిన ఘటనకు సంబంధించిన వివరాలు తెలియవన్నారు. ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని సింధుదుర్గ్ జిల్లా మంత్రి తెలిపారు. అదే ప్రదేశంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

## '20-30 ఏళ్ల నుంచి ఈ ఒత్తిడిని అధిగమించా'

### వివాహంపై కశ్మీరీ యువతుల ప్రశ్నకు రాహుల్ గాంధీ సమాధానం



**ఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముందు మరోసారి పెళ్లి ప్రస్తావన వచ్చింది. వివాహం ఎప్పుడు చేసుకుంటారని కశ్మీరీ యువతులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 20, 30 ఏళ్లుగా ఈ ఒత్తిడిని అధిగమించానని చెప్పడం గమనార్హం. ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో పర్యటించిన రాహుల్.. శ్రీనగర్ కు చెందిన పలువురు విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంలో పెళ్లి చేసుకోవడంపై కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడి వస్తోందా? అని రాహుల్ వారిని ప్రశ్నించారు. అదే సమయంలో మీ పెళ్లి ఎప్పుడు అంటూ రాహుల్నే ఎదురు ప్రశ్న వేశారు. దానికి నవ్వుతూ బదులిచ్చిన ఆయన.. '20-30 ఏళ్ల నుంచి ఈ ఒత్తిడిని అధిగమించా' అంటూ సమాధానమిచ్చారు.వివాహం గురించి తదుపరి ప్రణాళికలు ఏంటని రాహుల్ని ప్రశ్నించగా.. ప్రస్తుతానికి అటువంటిదేమీ లేదన్నారు. కానీ.. వాటిని తోసిపుచ్చలేమని చెప్పారు. దాంతో వివాహానికి మమ్మల్నీ ఆహ్వానించండి అంటూ అక్కడున్న విద్యార్థినులు కోరగా.. తప్పకుండా పిలుస్తానంటూ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోను తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు.ఈ ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల సమయంలోనూ రాహుల్ గాంధీ వివాహం గురించి ప్రస్తావన వచ్చింది. సోదరి ప్రియాంకా గాంధీతో కలిసి రాయ్బరేలీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయనకు.. పార్టీ అభిమానుల నుంచి ఇదే ప్రశ్న ఎదురైంది. పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు? అన్న ప్రశ్నకు.. 'ఇక తొందరగా చేసుకోవాలి' అని బదులిచ్చిన విషయం తెలిసిందే.

# శ్రీశైలంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి..

### గోకులంలో విశేష గోపూజలు..



**విశ్వంభర, శ్రీశైలం :** కృష్ణాష్టమి సందర్భంగా శ్రీశైలం దేవస్థానంలో ఉదయం గోపూజ ఘనంగా నిర్వహించారు. క్షేత్రంలో నిత్యం ప్రాతఃకాలంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుండగా జన్మాష్టమి సందర్భంగా నిత్యసేవతో పాటు విశేషం జరిపించారు. మొదట ఆలయప్రాంగణంలో ఉన్న గోకులంలో ఆవుదూడలకు పూజాధికాలు నిర్వహించారు. అంతకు ముందు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు, వేదపండితులు పూజా సంకల్పం పఠించారు. ఆ తర్వాత కార్యక్రమంగా నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూ జరిపించారు. శ్రీసూక్తంతోనూ, గో అష్టోత్తరమంత్రంతోనూ గోవులకు షోడశ ఉపచారాలతో పూజాధికాలు జరిపించారు. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. దేవస్థాన గో సంరక్షణశాలలో కూడా శ్రీకృష్ణుడి, గోవులకు పూజలు చేశారు. వేద సంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉందని.. వేదాలు, ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు అన్నీ గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొంటున్నాయని ఆలయ పండితులు తెలిపారు. గోవు సకల దేవతలకు ఆవాస స్థానమని.. దాన్ని పూజించడం ద్వారా దేవతలందరినీ పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయని చెప్పారు. జగన్మాత లలితాపరమేశ్వరి గోవురూపంలో భూమిపై సంచరిస్తుందని చెప్పబడిందన్నారు. తాను చేసిన ప్రతిపనిలో వైశిష్ట్యాన్ని బోధించిన శ్రీకృష్ణపరమాత్ముడు ఆవుల మంద అధికంగా ఉన్న కారణంగా గోకులంగా పేరొందిన రేపల్లెలో పెరిగి గోవులను కాసి, గోపాలునిగా పేరుగాంచి.. గోవు అనంత మహిమను లోకానికి తెలియజేశాడని.. ఈ కారణంగానే గోకులాష్టమి రోజున గోవును పూజించడం సంప్రదాయంగా మారిందన్నారు. కార్యక్రమంలో ఈవో డీ పెద్దిరాజు, ఏఈవో ఐఎన్వీ మోహన్, పర్యవేక్షకురాలు స్వర్ణలత, అర్చకులు పాల్గొన్నారు.

## మానవతామూర్తి మదర్ థెరిసా : వైఎస్ జగన్



**విశ్వంభర, అమరావతి:** భారతరత్న, నోబెల్ గ్రహిత మదర్ థెరిసా మానవతామూర్తి అని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. మదర్ థెరిసా జయంతి సందర్భంగా జగన్ ఎక్స్ వేదిక ద్వారా స్పందించారు. ఎంతో మంది అనాథలు, అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపడమే కాదు వారికి విద్యాబుద్ధులు చెప్పించి వారి భవిషత్తుకు బంగారు బాటలు వేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజలు, రోగ పీడితులు, కుష్టువ్యాధి గ్రస్తులూ, అనాథ పిల్లలే తన ఆస్తిగా భావించి వారందరినీ అక్కున చేర్చుకున్నారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ నగరంలోని నిర్మల్ హృదయ్ భవన్ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేలా సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు. మదర్ థెరిసా జయంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నట్లు ప్రకటించారు. ఏపీ ప్రజలకు శ్రీకృష్ణా జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. అందరిపైన, రాష్ట్రంపైన భగవంతుడి ఆశీస్సులు ఉండాలని అన్నారు. అధ్యాత్మికంగా శక్తినిచ్చే పండుగ ప్రజలందరినీ ఏకం చేస్తుందని, చెడును నిర్మూలించి ధర్మాన్ని కాపాడడంలో శ్రీకృష్ణుడి బోధనలు మానవాళికి ఆచరణీయమని అన్నారు.

## ఏపీని టూరిస్ట్ హబ్‌గా మారుస్తాం : మంత్రి కందుల దుర్గేష్



**విశ్వంభర, అమరావతి:** ఏపీని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి టూరిస్ట్ హబ్‌గా మారుస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కోనసీమ జిల్లా పిచ్చుకలంక పర్యాటక ప్రాంతాన్ని ఒబెరాయ్ గ్రూప్ ప్రతినిధులతో కలసి మంత్రి, ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, బండారు సత్యానంద్‌రావు, అధికారులు సందర్శించారు. ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్రిడ్జి వద్ద ఉన్న 56 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని వారు పరిశీలించారు. రాష్ట్రంలో గండికోట, తిరుపతి, విశాఖలో ఒబెరాయ్ సంస్థ రిసార్ట్స్ నిర్మాణాలు చేసేందుకు ఒబెరాయ్ అంగీకారం తెలిపిందని, అదే కోవలో పిచ్చుకలంకలోనూ రిసార్ట్స్ నిర్మాణం జరిగితే పర్యాటక ప్రాంతంగా గుర్తింపు వస్తుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న టెంపుల్ ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళను మించి అందాలు కోనసీమ జిల్లాలో ఉన్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పర్యాటక రంగం తరఫున సహకారం అందిస్తామని వివరించారు.

## కార్మిక కుటుంబాలను అడ్డం పెట్టుకుని వైసీపీ రాజకీయం : ఏపీ హోంమంత్రి అనిత



**విశ్వంభర, అమరావతి:** కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టుకుని రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. విజయవాడలో ఆమె సోమవారం మీడియాతో మాట్లాడారు. విశాఖ, అనకాపల్లి జిల్లాలోని పారిశ్రామిక వాడలో జరిగిన ప్రమాదాలపై వైసీపీ అనవసర రాజకీయం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రమాదం జరిగిన ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన స్పందిస్తుందని వెల్లడించారు. అయితే వైసీపీ పాలన కంటే మెరుగైన పాలన కూటమి ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. అనకాపల్లి పరవాడలో సినర్జన్ బాధితులకు సైతం రూ. కోటి పరిహారం అందజేస్తామని అన్నారు. ఘటనలో మొత్తం నలుగురిలో ముగ్గురు చనిపోవడం దురదృష్టకరమని , బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు , రాష్ట్ర మంత్రులు బాధితులను పరామర్శించి వారికి భరోసా కల్పించామని తెలిపారు.

## ఏ శాఖలో చూసినా అప్పులు తప్ప ఆదాయమే లేదు..

### మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు



**విశ్వంభర, అమరావతి:** గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని ఏపీ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. గత ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని.. రూ. 13లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు. ఏ శాఖను రివ్యూ చేసినా.. ఎక్కడా అప్పులు తప్ప ఆదాయమే కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. ఒక్కొక్క హామీని నెరవేరుస్తుందని అచ్చెన్నాయుడు తెలిపారు. పెంచిన పింఛన్లను రాజకీయ, పార్టీలకు అతీతంగా అందించామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. ఛాలెంజింగ్‌గా ఉన్న కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు మెచ్చే నాయకుడిగా పనిచేసి చూపిస్తానని వెల్లడించారు. అధికారుల బదిలీల్లో అక్రమాలు జరుగుతున్నాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపైనా మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. అధికారుల బదిలీలు పారదర్శంగా జరుగుతాయని తెలిపారు. అటెండర్ నుంచి ఉన్నతాధికారి వరకు బదిలీల కోసం ఒక్క పైసా ఇచ్చినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బదిలీల కోసం పైరవీలను ప్రోత్సహించవద్దని సూచించారు.

## అనకాపల్లి జిల్లాలో 912 కిలోల గంజాయిని పట్టుకున్న పోలీసులు



విశ్వంభర, అమరావతి: గంజాయి సాగు, అక్రమరవాణాను అడ్డుకునేందుకు ఏపీ పోలీసులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా రహదారులపై వాహనాలను తనిఖీ చేస్తు గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నారు. సోమవారం ఒడిశా నుంచి అనకాపల్లి జిల్లా గుండా లారీలో తరలిస్తున్న 912 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఎస్పీ దీపిక వెల్లడించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి విచారణ జరుపుతున్నామని, మరో 5గురిని పట్టుకోవాల్సి ఉందని వివరించారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 45 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా విజయవాడలో 200 కిలోల గంజాయిని పట్టుకున్నామని డీసీపీ హరికృష్ణ వివరించారు. గంజాయ అమ్ముతున్న 120 మందిని అదుపులోకి తీసుకుని వారిపై 35 కేసులు నమోదు చేశామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో నిఘా పెడుతున్నామని అన్నారు. పట్టుబడిన వారిపై గతంలో కేసులు కూడా ఉన్నాయని తెలిపారు. విజయవాడలో మత్తుపదార్థాలు సేవించే 150 ప్రాంతాలను గుర్తించామని , మైనర్లు సైతం గంజాయికి బానిసై విక్రయాల వైపు వెళున్నారని అన్నారు.

## త్వరలోనే చెత్త పన్ను రద్దు: ఏపీ మంత్రి నారాయణ



విశ్వంభర, అమరావతి: వైసీపీ పాలనలో అవినీతి కొత్త పుంతలు తొక్కిందని మంత్రి నారాయణ అన్నారు. టీడీఆర్ బాండ్ల రూపంలో రూ.వేల కోట్లు పక్కదారి పట్టాయని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ శాఖల వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయ్యాయని అన్నారు. మున్సిపల్ శాఖలోని సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చెత్తపన్నును కూడా త్వరలోనే రద్దు చేస్తామని తెలిపారు. తిరుపతి నగరపాలిక, పట్టణాభివృద్ధి అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. తిరుపతిలో తాగునీటి సరఫరా, యూడీఎస్‌ల పనితీరుపై సమీక్ష చేశారు. కండలేరు, బాలాజీ జలాశయాల్లో నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తిరుపతి వాసులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తాగునీటిని వారానికి ఒకసారి పరీక్షించాలని సూచించారు. టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణకు కమిటీ వేశామని మంత్రి నారాయణ తెలిపారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాలను తేలుస్తామని స్పష్టం చేశారు. 2014-19 మధ్య ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అభివృద్ధి జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర నిధులకు రాష్ట్ర వాటా కేటాయించలేదని ఆరోపించారు. 2023-24లో కేంద్రం కేటాయించిన నిధులను దారిమళ్లించారని అన్నారు. తుడాలో జీతాల కోసమే రూ. 15 కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఏ అభివృద్ధి సంస్థకూ లేని రీతిలో తుడాలో ఖర్చులు చేశారని మండిపడ్డారు. ఉద్యోగులను నియమించి సొంత పనులకు వాడుకున్నారని అన్నారు. ఉద్యోగ నియామకాలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్నిమాపక, రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలతో తమ శాఖ సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. ప్రజలను తిప్పకుండా వీలైనంత తొందరగా అనుమతులు ఇవ్వాలని ఆదేశించామని చెప్పారు.

## ఏపీలో మంకీపాక్స్ కలకలం..

### అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం

**విశ్వంభర, అమరావతి:** ప్రపంచవాప్తంగా హడలెత్తిస్తున్న మంకీపాక్స్ ఏపీలోనూ కలకలం రేపింది. దుబాయ్?నుంచి విజయవాడకు వచ్చిన ఓ చిన్నారికి మంకీపాక్స్? లక్షణాలు ఉన్నట్లు వార్తలు రావడంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందుకోసం విజయవాడ కొత్త ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరు పడకలతో ఓ వార్డును సిద్ధం చేసింది. అందులో అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచింది. సూపర్?స్పెషాలిటీ బ్లాక్‌లో ఈ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్?డాక్టర్?వెంకటేష్?తెలిపారు. అన్ని రకాల ఇంజక్షన్లను అందుబాటులో ఉంచామని ఆయన చెప్పారు. ఇప్పటికే భారత ప్రభుత్వం దీనిపై అప్రమత్తమైంది. ఇదిలావుంటే డబ్ల్యూహెచ్‌వో?హెచ్చరికల నేపథ్యంలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. అన్ని రాష్ట్రాల్లోనూ టెస్టింగ్? కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్రం సూచించింది. అన్ని విమానాశ్రయాలను అప్రమత్తం చేసి విదేశాల నుంచి వచ్చేవారికి వైద్య పరీక్షలు చేయాలని తెలిపింది. ఇటు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. హైదరాబాద్‌లోని గాంధీ, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. గాంధీ ఆస్పత్రిలో ఇందుకోసం ప్రస్తుతం 20 పడకలు కేటాయించారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంతవరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని అధికారులు చెబుతున్నారు. తాము పూర్తి స్థాయి అప్రమత్తంగా ఉన్నట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంటున్నారు.

## మన్యం జిల్లాలో ఘోరం..

### ఏనుగుల దాడిలో వృద్ధుడు మృతి

**విశ్వంభర, అమరావతి:** అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో ఘోరం జరిగింది . ఏనుగుల దాడిలో వృద్ధుడు చనిపోయిన ఘటన కొమరాడ మండలం వన్నాం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. శివుడినాయుడు (62) అనే వృద్ధుడు సమీప వాగులో స్నానం చేసి ఇంటికి వెళ్తుండగా అరటితోటలో ఉన్న ఏనుగులు అతడిపై దాడి చేశాయి. దీంతో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు, అటవిశాఖాధికారులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి అధికారులు చేరుకున్నారు. శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా ఏపీలోని చిత్తూరు, మన్యం ఏనుగుల బీభత్సవాన్ని సీరియస్‌గా తీసుకున్న ఏపీ ప్రభుత్వం ఇటీవల కర్ణాటక ప్రభుత్వంతో చర్చించింది. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్వయాన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, అటవి మంత్రి, అక్కడి అధికారులతో మాట్లాడి కుంకీ ఏనుగుల కొరతను వారికి వివరించారు. కర్ణాటక, ఏపీ సరిహద్దు ప్రాంతాల్లో ఏనుగుల సమస్య అధికంగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు రెండు ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. అనంతరం 8 కుంకీ ఏనుగులను ఏపీకి అందించేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది.

# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలి

### బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ సీవీఎస్వో శ్రీధర్

**విశ్వంభర, తిరుమల:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా భద్రత ఏర్పాట్లను సోమవారం టీటీడీ సీవీఎస్వో శ్రీధర్ పరిశీలించారు. అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. భద్రత పరంగా తీసుకోవా ల్సిన జాగ్రత్తలను అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. వాహనమండపం, భక్తులు గ్యాలరీలలోనికి వచ్చేందుకు మాడ వీధులలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, గ్యాలరీలలోని ముఖ్యమైన ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాల పార్కింగ్, తదితర అంశాలను పరిశీలించి సూచనలు చేశారు. ఆయన వెంట ఈఈలు సుబ్రహ్మణ్యం, సుధాకర్, డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, ఆర్యోగ శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు. తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనంతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేం దుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు.



# రోహిత్ వేలానికొస్తే రికార్డులు గల్లంతే..

## ఫ్రాంచైజీల కన్ను అతడిమీదే..!



**ఢిల్లీ:** వచ్చే ఏడాది జరుగబోయే ఇండియన్ ప్రీమియర్ మెగా వేలం ఆసక్తికరంగా మారనుంది. ఇప్పటికే హెడ్‌కోచ్‌లను మార్చిన ఫ్రాంచైజీలు ఐపీఎల్ టైటిల్ కల తీర్చే కెప్టెన్ కోసం ఎన్ని కోట్లు అయినా ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి. ఈసారి మెగా వేలంలో రికార్డు ధర పలికేవాళ్ల జాబితాలో ముంబై ఇండియన్స్ మాజీ సారథి రోహిత్ శర్మ పేరు వినిపిస్తోంది. తాజాగా పంజాబ్ కింగ్స్ క్రికెట్ డెవలప్‌మెంట్ హెడ్ సంజయ్ బంగర్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు.
'రోహిత్ శర్మ వేలానికి వస్తాడా? లేదా? అనే విషయంలో స్పష్టత కోసం మేము ఎదురుచూస్తున్నాం. రోహిత్‌ను ముంబై అట్టిపెట్టుకుంటుందా? లేదా? అనేది తెలియాలి. నేను ఒకప్పుడు రోహిత్‌తో దక్కన్ చార్జర్స్‌కు ఆడాను. ఇప్పుడు అతడు ముంబై ఆటగాడు. అతడు గనుక ఆక్షన్‌లో ఉంటే ఫ్రాంచైజీలు పోటీ పడుతాయి. హిట్‌మ్యాన్ అందరికంటే అత్యధిక ధర పలికే ఆవకాశం ఉంది. అప్పుడు మా పర్స్‌లో ఎంత డబ్బు ఉంటుందో చూసుకొని ఆలోచిస్తాం' అని బంగర్ తెలిపాడు.
ముంబైని ఐదు సార్లు విజేతగా నిలిపిన రోహిత్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ లు కూడా కాచుకొని ఉన్నాయి. హిట్‌మ్యాన్‌ను దక్కించుకునేం దుకు రూ.50 కోట్లు అయినా వెచ్చించేందుకు ఈ రెండు ఫ్రాంచైజీలు రెడీగా ఉన్నాయని సమాచారం.
రెవ్ స్పోర్ట్స్‌కు చెందిన రోహిత్ జుగ్లన్ విశ్లేషణ ప్రకారం.. మెగా వేలానికి ముందే రోహిత్ శర్మను కొనేందుకు పలు జట్లు ఆసక్తి చూపిస్తున్నాయి. అయితే.. ఢిల్లీ క్యాపిటల్స్ అతడి కోసం ఏకంగా రూ.50 కోట్లు దాచి పెట్టుకుంది. రిషభ్ పంత్ను వదిలేసే ఆలోచనలో ఉన్న ఢిల్లీ రోహిత్‌ను ఎలాగైనా తమ కెప్టెన్‌గా నియమిం చుకోవాలని భావిస్తోంది.
మరోవైపు కేఎల్ రాహుల్‌పై నమ్మకం కోల్పోయిన లక్నో సూపర్ జెయింట్స్ సైతం రోహిత్ శర్మపై గురి పెట్టింది. రోహిత్ ఓకే చెప్పడమే ఆలస్యం రూ.50 కోట్లు చెల్లించేందుకు రెడీగా ఉన్నాయి ఈ రెండు ఫ్రాంచైజీలు. 17వ సీజన్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆడిని హిట్‌మ్యాన్ ఫ్రాంచైజీ మారనున్నాడనే వార్తలు వైరల్ అవుతున్నాయి. టీమిండియా 13 ఏండ్ల పొట్టి ప్రపంచ కప్ కలను నిజం చేసిన అతడిని ఢిల్లీ, లక్నోలలో ఏ జట్టు సొంతం చేసుకుంటుందో చూడాలి.

# బంగ్లాదేశ్‌కు భారీ షాక్..

## సీనియర్ ఆల్‌రౌండర్‌కు జరిమానా



**విశ్వంభర (క్రీడా విభాగం):** పాకిస్థాన్‌పై తొలి టెస్టు విజయోత్సాహంలో ఉన్న బంగ్లాదేశ్‌కు భారీ షాక్. ఇప్పటికే హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్‌కు జరిమానా పడింది. రావల్పిండి టెస్టులో అతడు ఐసీసీ నియమావళిని ఉల్లంఘించడమే అందుకు కారణం. ఆట ఆఖరోజైన ఆదివారం షకీబ్ బంతిని పాక్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్‌పైకి విసిరాడు.ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న మ్యాచ్ రిఫరీ ఐసీసీకి ఫిర్యాదు చేశాడు. దాంతో, షకీబ్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత పడింది. అసలేం జరిగిందంటే..? రావల్పిండి టెస్టులో బంగ్లాదేశ్ విజయానికి ఆరు వికెట్లు అవసరమైన దశలో షకీబ్ బంతి అందుకున్నాడు. అప్పటికీ పాక్ స్కోర్ 103-4.
ఆ సమయంలో క్రీజులో మహ్మద్ రిజ్వాన్(18), నాన్ స్ట్రయికింగ్‌లో అబ్దుల్లా(37) ఉన్నారు. ఇక రనప్ పూర్తి చేసి షకీబ్ బంతిని విసిరేందుకు సిద్ధమయ్యాడు. అయితే బంతిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేని పక్కకు జరిగాడు. దాంతో, చిర్రెత్తుకొచ్చిన షకీబ్ బంతిని రిజ్వాన్ తల మీదుగా వికెట్ కీపర్ వైపు విసిరాడు.

### ముష్ఫికర్ రహీమ్(191)

ఊహించని పరిణామంతో షాక్ తిన్న అంపైర్ ఇదేంటీ.. ఏం చేస్తున్నావ్ అంటూ షకీబ్ తీరును తప్పు పట్టాడు. అంతేకాదు ఆ బంతిని రద్దు చేస్తున్నట్టు ప్రకటించాడు. మ్యాచ్ అనంతరం షకీబ్ దురుసు ప్రవర్తనను ఐసీసీ దృష్టికి తీసుకెళ్లాడు. షకీబ్ వీడియో పరిశీలించిన ఐసీసీ క్రమశిక్షణ కమిటీ అతడు నియమాలను ఉల్లంఘించినట్టు తేల్చింది. అందుకు శిక్షగా అతడికి మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది.

### ఆ ఇద్దరూ అదరగొట్టగా..

స్వదేశంలో ఉద్రిక్త పరిస్థితుల నడుమ పాకిస్థాన్ పర్యటనకు వచ్చిన బంగ్లాదేశ్ జట్టు చరిత్ర సృష్టించింది. నజ్ముల్ హుసేన్ శాంటో సారథ్యంలోని బంగ్లా.. పాకిస్థాన్‌పై టెస్టుల్లో తొలి విజయం నమోదు చేసింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన రావల్పిండి టెస్టులో బంగ్లాదేశ్ 10 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది.
సీనియర్ ఆటగాడు ముష్ఫికర్ రహీమ్(191) సూపర్ సెంచరీకి.. యువ ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్(77, 4/21) ఆల్‌రౌండ్ షో తోడవ్వడంతో పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు. మొదటి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ కొట్టిన పాక్ రెండో ఇన్నింగ్స్‌లో 140 రన్స్‌కే కుప్పకూలింది. స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేధించిన పర్యాటక జట్టు పాకిస్థాన్ గడ్డపై మరే జట్టుకు సాధ్యంకాని రికార్డును సొంతం చేసుకుంది.

# బీసీసీఐకి కొత్త కార్యదర్శి రేసులో రోహన్ జైట్లీ ?



**విశ్వంభర (క్రీడా విభాగం):** భారత క్రికెట్ నియంత్రణ మండలి సెక్రటరీ జై షా ఐసీసీ అధ్యక్ష ఎన్నికలపై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఐసీసీ కొత్త బాస్‌గా షా ఎన్నిక ఏకగ్రీమవ్వడం ఖాయమని సమాచారం. ఈ నేపథ్యంలో జై షా వారసుడు ఎవరు? అనే చర్చ మొదలైంది. అయితే.. ఢిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ సెక్రటరీ రేసులో అందరికంటే ముందున్నాడని టాక్.మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కుమారుడైన రోహన్ బీసీసీఐ తదుపరి సెక్రటరీగా బాధ్యతలు చేపట్టడం లాంఛనమే అని వార్తలు వినిపిసిస్తున్నాయి. 2021లో డీసీఏకు జరిగిన ఎన్నికల్లో రోహన్ 1,658 ఓట్లు సాధించి సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్‌పై గెలుపొందాడు.

### విజయ సంకేతం చూపిస్తున్న రోహన్ జైట్లీ..

అంతర్జాతీయ క్రికెట్ మండలి అధ్యక్ష ఎన్నికలకు వేళైంది. త్వరలోనే ఐసీసీ సభ్య దేశాలు కొత్త నాయకుడిని ఎన్నుకోనున్నాయి. ప్రస్తుతం అధ్యక్షుడిగా కొనసాగుతున్న గ్రెగ్ బార్క్లే పదవీ కాలం నవంబర్‌లో ముగియనుంది. ఇప్పటికే రెండు పర్యాయాలు ఈ పదవిలో ఉన్న గ్రెగ్ ఇక వైదొలగాలని భావిస్తున్నాడు. అందువల్ల కొత్త బాస్ ఎంపిక అనివార్యమైంది. ఐసీసీ పీఠంపై జై షా కన్నేశాడని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ అతడు పోటీలో నిలిస్తే కొత్త చీఫ్ ఎన్నిక ఏకగ్రీవం కావడం పక్కా అంటున్నారు విశ్లేషకులు.
ఐసీసీ అధ్యక్షపదవి కోసం నామినేషన్ వేసేందుకు ఆగస్టు 27వ తేదీ ఆఖరు. ఆలోపు ఆశావహులు తమ నామినేషన్లు పంపాలి. ఆ తర్వాత ఓటింగ్ ద్వారా కొత్త అధ్యక్షుడిని ఎన్నుంటారు. అయితే.. అందరి కళ్లు బీసీసీఐ సెక్రటరీ జై షా మీదే ఉన్నాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్‌గా కొనసాగుతున్న షా ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుస్తాడని కొందరు అంటున్నారు. కానీ, ఈ వార్తలపై బీసీసీఐ కార్యదర్శి మాత్రం ఇంకా నోరు మెదపడంలేదు.





# ఆటకు బ్రేక్ ఇచ్చిన భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్

**విశ్వంభర (క్రీడా విభాగం):** భారత స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ అనుకోకుండా ఆటకు బ్రేక్ ఇచ్చాడు. అనారోగ్యం కారణంగా ఈ యంగ్‌స్టర్ పలు టోర్నీలకు దూరం కానున్నాడు. కొన్ని రోజులుగా చికెన్‌గున్యాతో బాధ పడుతున్న ప్రణయ్ విశ్రాంతి తీసుకోనున్నాడు. ఈ విషయాన్ని అతడు సోమవారం 'ఎక్స్' వేదికగా అందరితో పంచుకున్నాడు. అందులో ప్రణయ్ హాస్పిటల్ బెడ్ మీద ఉన్నాడు. రెండు కాళ్లకు పట్టీలతో ఉన్న అతడు నవ్వుతూ కనిపించాడు. ఇంతకూ పోస్ట్‌లో ఏం రాశాడంటే..? చికెన్‌గున్యా నా శరీరంపై ప్రభావం చూపింది. ఒళ్లంతా నొప్పుల కారణంగా నేను అత్యుత్తమంగా బ్యాడ్మింటన్ ఆడలేపోతున్నా. అందుకని నా వైద్య బృందంతో చర్చించాక విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం ఈ వైరల్ ఫీవర్ నుంచి కోలుకోవడంపై దృష్టి పెట్టిన నేను త్వరలో జరుగబోయే కొన్ని టోర్నీలకు దూరం అవుతున్నా.ఈ కష్ట సమయంలో నన్ను అర్థం చేసుకొని, నాకు మద్దతుగా నిలిచిన మీ అందరికీ ధన్యవాదాలు. బలంగా తిరిగొస్తాను' అని ప్రణయ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో ప్రణయ్ భారత్‌కే చెందిన లక్ష్యసేన్చేతిలో ఓడిన విషయం తెలిసిందే.

# ట్రాయ్ కొత్త నిబంధనలతో సమస్యలు

## ఓటీపీల విషయంలో అవాంతరాలు ఎదురయ్యే అవకాశాలు



**విశ్వంభర (బిజినెస్):** స్పామ్ సందేశాల నివారణకు ట్రాయ్ తీసుకొచ్చిన కొత్త నిబంధనలు కొత్త సమస్యలను తెచ్చిపెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ఇ-కామర్స్ సంస్థల నుంచి మనకొచ్చే ఓటీపీల విషయంలో అవాంతరాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి. దీంతో గడువు కావాలని టెల్కోలు కోరుతుండగా.. అందుకు ట్రాయ్ సుముఖంగా లేదని తెలుస్తోంది. యూఆర్ఎల్స్, ఓటీటీ లింక్స్, ఏపీకేలతో కూడిన సందేశాలు, వైట్ లిస్ట్ చేయని కాల్ బ్యాక్ నంబర్లతో కూడిన సందేశాలను నిలిపివేయాలని టెలికాం కంపెనీలకు ట్రాయ్ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 31లోగా తమ మెసేజ్ టెంప్లేట్స్, కంటెంట్ను రిజిస్టర్ చేసుకోవాలని ఆయా సంస్థలకు సూచించింది. అయితే, సందేశాలు పంపే వివిధ సంస్థలు తమ హెడర్, టెంప్లేట్స్ మాత్రమే గతంలో టెల్కోలతో రిజిస్టర్ చేసుకున్నాయి. అంటే లోపల కంటెంట్ ఏముందనే దానితో సంబంధం లేకుండా సందేశాలు బదిలీ అవుతూ వచ్చాయి. ట్రాయ్ కొత్త రూల్స్ ప్రకారం.. బ్లాక్ చెయిన్ ఆధారిత డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ టెక్నాలజీ (డీఎల్టీ)కి టెలికాం కంపెనీలు మారాలి. అంటే ప్రతి ఒక్క కమర్షియల్ మెసేజ్ను చదవాలి. రికార్డులకు అనుగుణంగా లేనివాటిని బ్లాక్ చేయాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 1 నుంచే వీటిని అమలు చేయాల్సి ఉన్న నేపథ్యంలో గడువు పెంచాలని ఎయిర్టెల్, జియో, వొడాఫోన్ ట్రాయ్ను కోరుతున్నాయి. ఇప్పటికే కావాల్సినంత గడువు ఇచ్చిన నేపథ్యంలో పొడిగించేందుకు ట్రాయ్ సుముఖంగా లేదని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. సాధారణంగా బ్యాంకులు డబ్బులు క్రెడిట్ లేదా డెబిట్ అయినప్పుడు ఆ వివరాలతో పాటు ఏదైనా మోసపూరిత లావాదేవీ జరిగిందని గుర్తిస్తే తమను సంప్రదించాలంటూ కాల్బ్యాక్ నంబర్ ను కూడా ఇస్తుంటాయి. గడువులోగా ఆ సందేశాలను వైటైలిస్ట్ చేయకుంటే.. సెప్టెంబర్ 1 నుంచి అలాంటి సందేశాలు నిలిచిపోయే అవకాశం ఉంది.

# విజయ్ శేఖర్ శర్మకు సెబీ షోకాజ్ నోటీసు..

## భారీగా పేటీఎం షేర్ పతనం..



**విశ్వంభర (బిజినెస్):** పేటీఎం సీఈఓ విజయ్ శేఖర్ శర్మకు స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' షోకాజ్ నోటీసులు ఇచ్చిన వార్తలు రావడంతో సోమవారం స్టాక్ మార్కెట్లలో పేటీఎం షేర్ దాదాపు 9 శాతం పతనమైంది. పేటీఎం డైరెక్టర్లకు కూడా సెబీ నోటీసులు జారీ చేసింది. దీంతో బీఎస్ఈలో పేటీఎం షేర్ 8.8 శాతం నష్టపోయి రూ.505.25కు పడిపోయింది. 2021 నవంబర్‌లో ఐపీఓకు వెళ్లినప్పుడు క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదని పేర్కొంటూ సెబీ నోటీసు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇంతకుముందు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ పై ఆర్బీఐ విచారణ నివేదిక ఆధారంగా ఎంక్వైరీ ప్రారంభమైంది. సెబీకి ఐపీఓ పత్రాలు సమర్పించినప్పుడు విజయ్ శేఖర్ శర్మ... పేటీఎం ఉద్యోగిగా కాకుండా ప్రమోటర్ గా యాజమాన్య నియంత్రణ కలిగి ఉన్నట్లు తెలిపారు. పేటీఎం సీఈఓ వైఖరిని బోర్డు సభ్యులు ఆమోదిస్తున్నారా? లేదా? తెలుపాలంటూ వారికీ సెబీ నోటీసు జారీ చేసింది. సెబీ నిబంధనల ప్రకారం దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయిన తర్వాత ప్రమోటర్లు ఎంప్లాయి స్టాక్ ఆప్షనస్ పొందడం నిషేధం. 2021లో ఐపీఓకు వెళ్లడానికి ముందే పేటీఎం సీఈఓ విజయ్ శేఖర్ శర్మ తన వాటాలో 5 శాతం తన కుటుంబ ట్రస్ట్ వీఎస్ఎస్ హోల్డింగ్ ట్రస్ట్ కు ట్రాన్స్ ఫర్ చేశారు. పేటీఎంలో 14.6 శాతం వాటా గల విజయ్ శేఖర్ శర్మ వాటా.. వీఎస్ఎస్ హోల్డింగ్ ట్రస్టుకు బదిలీ చేసిన తర్వా 9.6 శాతానికి దిగి వచ్చింది. దీంతో కంపెనీ నిర్వహణ బాధ్యతలు నిర్వహించవచ్చునని పేటీఎం వర్గాలు తెలిపాయి. 10 శాతం లోపే వాటా గల వాటాదారులు కంపెనీని ప్రొఫెషనల్ గా మేనేజ్ చేయొచ్చునని తెలుస్తున్నది.



# త్వరలో అందుబాటులోకి యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్..!

**విశ్వంభర (బిజినెస్):** యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) గురించి ఇప్పుడు తెలియని వాళ్లు ఉండరు. డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థలో ఇదొక సంచలనం. పేటీఎం , ఫోన్ పే లాంటి యాప్‌ల ద్వారా ఆన్‌లైన్ పేమెంట్‌లు జరిపే ప్రతి ఒక్కరికీ ఇది సుపరిచితమే. గ్రామీణ స్థాయిలోనూ డిజిటల్ చెల్లింపులకు శ్రీకారం చుట్టింది యూపీఐ. అదే తరహాలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇప్పుడు కొత్తగా యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యూఎల్ఐ) ను అందుబాటులోకి తీసుకురాబోతున్నది.మరింత సులభంగా రుణాలను పొందడానికి యూఎల్ఐని తెరపైకి తెస్తోందని ఆర్బీఐ. ఈ ప్లాట్‌ఫామ్ కూడా మరో సంచలనానికి తెర తీస్తుందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. దేశంలో రుణాల మంజూరు వ్యవస్థను మరింత వేగవంతం చేయడం దీని ఉద్దేశం. ఇది లెండింగ్ సెగ్మెంట్‌ను, ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చివేయగలదని భావిస్తున్నా రు. రుణాలు పొందడంలో ఇబ్బందులను తొలగించేలా యూఎల్ఐని రూపొందించినట్లు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు.కర్ణాటక రాజధాని బెంగళూరులో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై జరిగిన గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో శక్తికాంత దాస్ మాట్లాడారు. పైలట్ ప్రాజెక్ట్‌గా యూఎల్ఐని ప్రారంభించినట్లు వివరిం చారు. ఇందులో ఎదురయ్యే సాంకేతికపరమైన ఇబ్బందులను గుర్తించి పూర్తిస్థాయిలో దేశవ్యాప్తంగా యూఎల్ఐని అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను రూపురేఖలను యూపీఐ మార్చినట్లే దేశంలో రుణాలు ఇచ్చే విధానాన్ని కూడా యూఎల్ఐ మార్చివేస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు.గ్రామీణ రుణ గ్రహీతలకు ఇది మరింత ఉపయోగపడుతుందని, వారి అవసరాలకు అనుగు ణంగా దీన్ని రూపొందించినట్లు చెప్పారు. జన్‌ధన్ యోజన, ఆధార్, యూపీఐ తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థను మరింత వేగంగా పరుగులు పెట్టించేలా, రుణాల జారీని మరింత వేగవంతం చేసేలా యూఎల్ఐ కూడా ఓ విప్లవాత్మక మార్పుల కు శ్రీకారం చుడుతుందని శక్తికాంత దాస్ వ్యాఖ్యానించారు. జామ్-యూపీఐ- యూఎల్ఐలను ఆయన త్రిమూర్తులుగా అభివర్ణించారు.

# భారత్ జీడీపీ వృద్ధి 7.10 శాతం

## ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక అంచనా



**విశ్వంభర (బిజినెస్):** 2024-25 మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్ కాలంలో) భారత ఆర్థిక వ్యవస్థ 7-7.10 శాతం వృద్ధి చెందుతుందని ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక అంచనా వేసింది. ఆర్బీఐ తన తాజా ద్రవ్య విధాన సమావేశంలో 2024-25 మొత్తం ఆర్థిక సంవత్సరం జీడీపీ వృద్ధిని 7.20 శాతంగా అంచనా వేసింది. అయితే, మొదటి త్రైమాసిక జీడీపీ డేటా ఈ శుక్రవారం విడుదల కానుంది. ఎస్బీఐ రీసెర్చ్ గ్రూప్ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ సౌమ్య కాంతి ఘోష్ రాసిన తన తాజా ఎకోర్రాప్ నివేదికలో పెరుగుతున్న ప్రపంచ సరుకు రవాణా, కంటైనర్ ఖర్చులు, సెమీకండక్టర్ కొరతతో సహా అనేక ఒత్తిళ్లు, సవాళ్లు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగానే ఉందని పేర్కొంది. జులైలో అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) 2024 భారత వృద్ధి అంచనాలను 6.80% నుంచి 7 శాతానికి పెంచింది.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

### 25వేలకు ఎగువన నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ దూసుకెళ్లాయి. విదేశీ పెట్టుబడులూ కలిసొచ్చాయి. రేట్ల కోతకు సమయం వచ్చిందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్పర్సన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్లలో జోష్కు కారణం. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 700కి పైగా పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 25 వేల స్థాయి ఎగువన ముగియడం గమనార్హం. సెప్టెంబరులో కనీసం 25 బేసిస్ పాయింట్ల మేర రేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు ఉన్నాయి.
సెన్సెక్స్ ఉదయం 81,388.26 వద్ద (క్రితం ముగింపు 81,086.21) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,824.27 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 611.90 పాయింట్ల లాభంతో 81,698.11 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 182.75 పాయింట్ల లాభంతో 25,005 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.89గా ఉంది.
సెన్సెక్స్ 30 సూచీలో హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్సర్వ్, టెక్ మహీంద్రా, జేఎస్ డబ్ల్యూ స్టీల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, మారుతీ సుజుకీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.76 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా వడ్డీ రేట్ల కోత అంచనాల వేళ పసిడికి డిమాండ్ ఏర్పడింది. ఔన్సు ధర 2,560 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది.

# ప్రభాస్‌తో మళ్లీ పని చేయాలనుంది: ఈశ్వర్ హీరోయిన్ శ్రీదేవి



ప్రభాస్ హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన చిత్రం ఈశ్వర్. శ్రీదేవి విజయ్‌కుమార్ హీరోయిన్‌గా నటించింది. టాలీవుడ్ యాక్టర్ నారా రోహిత్ నటిస్తున్న తాజా చిత్రం 'సుందరకాండ'. వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వృతి వాఘని హీరోయిన్‌గా నటిస్తుండగా.. శ్రీదేవి విజయ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మూవీ టీజర్ లాంచ్ సందర్భంగా తెలుగు మీడియాతో చిట్ చాట్ చేసింది శ్రీదేవి. చాలా కాలం తర్వాత తెలుగు సినిమాలో నటిస్తోన్న ఈ భామ తన కోస్టార్ ప్రభాస్ గురించి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సూపర్ పాపులారిటీ, స్టార్ డమ్ సంపాదించినప్పటికీ ప్రభాస్ క్యారెక్టర్‌లో ఎలాంటి మార్పు రాలేదని చెప్పింది. ఎవరూ అందుకోలేని స్టార్‌డమ్‌తో విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేసింది శ్రీదేవి. అంతేకాదు సరైన అవకాశమొస్తే ప్రభాస్‌తో మళ్లీ కలసి పనిచేయాలని ఉందని చెప్పుకొచ్చింది.శ్రీదేవి తనకు ఈశ్వర్ రీరిలీజ్ అయితే చూడాలని కూడా ఉందంటూ చెప్పింది. ఇంకేంటి మరి రానున్న రోజుల్లో అన్నీ కుదిరితే ఈశ్వర్ కాంబినేషన్‌ను మరోసారి చూడొచ్చన్నమాట. మరి ఈశ్వర్ కాంబోలో సిల్వర్ స్క్రీన్‌పై ప్రజెంట్ చేసేదెవరో చూడాలి.





## నాకిప్పుడు 59..మళ్లీ పెళ్లి అంటే కష్టమే

### ఓ ఇంటర్వ్యూలో నటుడు అమీర్ ఖాన్



ఇప్పటికైతే మరో పెళ్లి చేసుకునే ఆలోచన లేదని బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ అన్నారు. తనపై అనేక బాధ్యతలు ఉన్నాయని, అందువల్ల ఇది సాధ్యం కాదేమో అంటూ సెలవిచ్చారు. తన వ్యక్తిగత జీవితంపై ఇలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైవాహిక బంధంపై మాట్లాడారు. నటి రియా చక్రవర్తి నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో ఆయన పాల్గొన్నారు. ఇందులో రియా అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర విషయాలు తెలిపారు. బంధం ఏదైనా సరే.. సక్సెస్ లేదా ఫెయిల్యూర్ అనేది ఇద్దరు వ్యక్తులపై ఆధారపడి ఉంటుంది. వివాహ వ్యవస్థ ఇప్పుడు ఎంతో మారింది. వివాహ బంధం సక్సెస్ కావాలంటే ఏం చేయాలని రియా చక్రవర్తి ప్రశ్నించగా.. వైవాహిక బంధానికి సంబంధించి నేను రెండుసార్లు ఫెయిల్ అయ్యాను. కాబట్టి పెళ్లి విషయంలో నా సూచనలు తీసుకోకపోవడం మంచిది. నాకు ఒంటరిగా జీవించడం ఇష్టం ఉండదు. నాకంటూ ఒక భాగస్వామి ఉండాలని కోరుకుంటా. ఒకరితో కలిసి ఉండటం.. ఇష్టాయిష్టాలు, కష్ట సుఖాలు వారితో పంచుకోవడం నాకు ఇష్టం. నా మాజీ సతీమణులు రీనా, కిరణ్‌తో నాకెంతో మంచి అనుబంధం ఉంది. నా దృష్టిలో మేమంతా ఒకే కుటుంబం. జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేం. కాబట్టి వైవాహిక బంధం సక్సెస్ అవుతుందా లేదా అనేది మనం ఎలా చెప్పగలం అని సమాధానమిచ్చారు. అనంతరం, మరో వివాహం చేసుకునే ఆలోచన ఉందా? అని అడగ్గా.. నా వయసు 59 ఏళ్లు. ఇప్పుడు నాకు మళ్లీ పెళ్లి అంటే చాలా కష్టంగా ఉంది. ప్రస్తుతం నాకు ఎన్నో బాధ్యతలు ఉన్నాయి. నా కుటుంబం, పిల్లలు, స్నేహితులతో రీ కనెక్ట్ అయ్యా. నాకెంతో ఇష్టమైన వారితో సంతోషంగా సమయాన్ని ఆస్వాదిస్తున్నా. నన్ను నేను మరింత ఉన్నతంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నానని ఆమిర్‌ఖాన్ అన్నారు. 1986లో రీనాదత్తాను ప్రేమించి పెళ్లాడారు ఆమిర్ ఖాన్. 2002లో విడాకులు తీసుకున్నారు. అనంతరం ఆయన కిరణ్‌రావును వివాహం చేసుకున్నారు. 'లగాన్'కు పని చేస్తున్న సమయంలో వీరి మధ్య స్నేహం కుదిరింది. పెద్దల అంగీకారంతో 2005లో వీరి వివాహం జరిగింది. 16 ఏళ్ల వైవాహిక బంధానికి 2021లో వీరిద్దరూ స్వస్తి పలికారు.

## క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో గేమ్‌ఛేంజర్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దాదాపు పూర్తి అయినట్టు తెలుస్తోండగా.. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఈ చిత్రం విడుదలకు సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. గేమ్ ఛేంజర్ రిలీజ్ డేట్‌పై ఎప్పుడు క్లారిటీ వస్తుందా అని డైలామాలో ఉండిపోయిన అభిమానుల కోసం ఆసక్తిక వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. రాంచరణ్ పీఆర్ టీం ప్రకారం గేమ్ ఛేంజర్ ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటివరకు వచ్చిన వార్తలను కొట్టిపారేస్తూ.. తాజాగా ఇచ్చిన సమాచారంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. విడుదల తేదీపై ఇక అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలియడంతో ఆనందంలో ఎగిరిగంతేస్తున్నారు అభిమానులు. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీలో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నట్టు తెలుస్తోండగా.. తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుందట. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తున్నాడు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు.

## ఫన్ ఎంటర్‌టైనర్‌గా సుందరకాండ

నారా రోహిత్ హీరోగా వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'సుందరకాండ' సందీప్ పిక్చర్ ప్యాలస్ పతాకంపై సంతోష్ చిన్నపోల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వృతి వాఘని కథానాయిక. సెప్టెంబర్ 6న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసింది. 'నాది మూలా నక్షత్రం.. 5 నిమిషాలకు మించి హ్యాపీగా ఉండను' అని నారా రోహిత్ చెబుతున్న డైలాగులు అలరిస్తున్నాయి. ఇటీవల ప్రతినిధి 2 సినిమాతో మంచి విజయం అందుకున్న నారా రోహిత్ మరో క్రేజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సుందరకాండ' వృతి వాఘని కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా సెప్టెంబర్ 6న ప్రేక్షకుల విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు. ఇక టీజర్ చూస్తే.. నాది మూలా నక్షత్రం.. 5 నిమిషాలకు మించి హ్యాపీగా ఉండను.. అంటూ తన దరిద్రమైన పాత్రను వ్యంగంగా రివీల్ చేశారు మేకర్స్. నారా రోహిత్ చాలా రోజుల తర్వాత ఫన్ ఎంటర్‌టైనమెంట్‌తో రాబోతున్నట్లు తెలుస్తుంది. శ్రీదేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, కమెడియన్ సత్య, అజయ్, గణేలిష్, అభినవ్ గోమతం, విశ్వంత్, రూపా లక్ష్మి , సునైనా , రఘు బాబు , అమృతం వాసు , అదుర్స్ రఘు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తుండగా.. ప్రదీష్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ.

## డబ్బు, పలుకుబడి,రాజకీయ అండ

### చిత్రసీమలో క్యాస్ట్ కౌచింగ్‌పై గాయని చిన్మయి




మళయాల చిత్రసీమలో క్యాస్ట్ కౌచింగ్‌పై జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ పై గాయని చిన్మయి తొలిసారి స్పందించారు. కమిటీ పనితీరును ఆమె ప్రశంసించారు. వుమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ నిర్ణయం వల్లే ఈ కమిటీ నివేదిక సిద్ధం చేయగలిగిందని చిన్మయి తెలిపారు. రాజకీయ బలం, డబ్బు వల్ల ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిని శిక్షించడం కష్టంగా మారిందని ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె అభిప్రాయపడ్డారు. వుమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పటివరకూ ఇలాంటిది ఏ పరిశ్రమలోనూ జరగలేదు. ప్రతీ ఇండస్ట్రీలో ఇలాంటి పరిస్థితులు ఉంటాయనేది బహిరంగ రహస్యం. చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులు సాధారణమని అందరూ భావిస్తుంటారు. ఇలాంటి ఘటన జరిగిందని చెప్పినా నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవడం లేదు. కొన్నేళ్లపాటు కేసు నడుస్తూనే ఉంటుంది. అధికారం, రాజకీయ బలం, డబ్బు వల్ల వారిని శిక్షించడం కష్టతరంగా మారిందని చిన్మయి తెలిపారు. అనంతరం ఆమె తనకు ఎదురైన పరిస్థితులు గుర్తు చేసుకున్నారు. తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తి తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించాడని.. అతడి గురించి బయటకు వచ్చి ధైర్యంగా మాట్లాడినందుకు తనకు ఆ పరిశ్రమలో వర్క్ లేకుండా చేశాడని చెప్పారు. కోలీవుడ్‌లో వచ్చిన ఎన్నో చిత్రాల్లో మనసుని హత్తుకునే పాటలు పాడి గాయనిగానే కాకుండా డబ్బింగ్ ఆర్టిస్ట్‌గానూ మంచి పేరు తెచ్చుకున్నారు చిన్మయి. విదేశాల్లో ప్రోగ్రామ్ కోసం వెళ్లినప్పుడు గీత రచయిత వైరాముత్తు తనని వేధింపులకు గురి చేశాడని, ఆయన మంచివాడు కాదని మీటూ వేదికగా ఆమె షాకింగ్ కామెంట్స్ చేశారు. అతడు చెప్పిన మాటలు విననందుకు తన కెరీర్‌పైనే దెబ్బ కొట్టాడని ఆమె గతంలో ఆరోపించారు.



## చిత్రీకరణ దశలో ముఫాసా: ది లయన్ కింగ్

### తెలుగు ట్రైలర్‌లో ముసాఫాకు మహేశ్ డబ్బింగ్



ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కిస్తున్న 'ముఫాసా': ది లయన్ కింగ్' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులు నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో కీలకమైన ముఫాసా పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పారు. అప్పుడప్పుడు ఈ చల్లని గాలి.. నా ఇంటి నుంచి వచ్చే జ్ఞాపకాలను గుర్తుచేస్తున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే అవి మాయమవుతున్నాయని అంటూ మహేశ్ చెప్పే డైలాగ్‌లు ఆకట్టుకునేలా ఉన్నాయి. అద్భుతమైన విజువల్స్‌తో మహేశ్ డైలాగ్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈ మేరకు మహేశ్ ట్వీట్ చేశారు. 'ముఫాసా'కు వాయిస్ ఓవర్ ఇవ్వడంపై మహేశ్ ఆనందం వ్యక్తంచేశారు. మనకు తెలిసిన, ఇష్టపడే పాత్రకు కొత్త అంకం. తెలుగులో 'ముఫాసా'కు వాయిస్‌ని అందించినందుకు చాలా సంతోసంగా ఉంది. ఈ క్లాసిక్‌కి నేను విపరీతమైన అభిమానిని కావడంతో ఇది నాకెంతో ప్రత్యేకంగా ఉంది' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. భారీ బ్జడెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు షారుక్‌ఖాన్ , ముఫాసా చిన్నప్పటి పాత్రకు ఆయన తనయుడు అబ్రం వాయిస్ ఓవర్ అందించారు. ముఫాసాకు అద్భుతమైన వారసత్వం ఉంది. అడవికి అతడే రారాజుగా ఉంటాడు. ఒక తండ్రిగా ఆ పాత్ర నా మనసుకు చేరువైంది. బాల్యం నుంచి రాజుగా ఎదగడం వరకూ ముఫాసా జీవితం ఎలా సాగిందనే విషయాన్నిఈ సినిమా చెబుతుంది.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com